నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

కొత్త చట్టాలపై పోలీసులకు శిక్షణా తరగతులు

ఈ నెల 30వరకు కొనసాగనున్న శిక్షణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జూలై 1నుంచి అమలుకానున్న నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించడం కోసం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి భద్రతల విభాగానికి చెందిన పోలీసు అధికారులతో పాటు వివిధ విభాగాలు ట్రాఫిక్, సీసీఎస్, సీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ విభాగాలకు చెందిన పోలీసు అధికారులకు వరంగల్ ఎల్‌బి కళాశాలలో శిక్షణా తరగతులను నిర్వహించారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాజరంభమైన ఈ శిక్షణ తరగతుల్లో ఇప్పటి వరకు 740 మంది పోలీసు అధికారులు శిక్షణ పొందారు. శిక్షణా తరగతులను ఈ నెల 30వ తేదీ వరకు



నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నాగబాబు, శాయంపేట ఎస్సై దేవేందర్, మనిషారెడ్డి, ట్రాఫిక్ ఎస్సైలు రామారావు, యుగంధర్, ఉమాకాంత్, రవి, పరశు రామ్‌తోపాటు హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్, హన్మకొండ డివిజనల్ పోలీసులు పాల్గొన్నారు.



హార్ట్ స్ట్రోక్‌పై విద్యార్థులకు శిక్షణ

నవతెలంగాణ-చెన్నరావుపేట

హార్ట్‌స్ట్రోక్ వచ్చినప్పుడు సీపీఆర్ విధానం, ప్రకృతి, మానవ నిర్మిత విపత్తుల వంటి విపత్తులపై సోమవారం మండల పరిధిలోని జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవ పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో10 బీయన్, ఎన్‌డిఆర్‌ఎఫ్ విజయవాడ బృందం కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం భగవాన్‌రెడ్డి అత్యవసర పరిస్థితుల్లో హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు సీపీఆర్ ఎలా చేయాలనే విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ బుపేందర్‌కుమార్ అండ్ టీం, నెక్కొండ ఎస్సై మహేందర్, చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్‌కుమార్, కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.శ్రీనివాసరావు, అకాడమీ డీన్ ఎండీ హమీద్‌పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎస్ సతీష్, ఫార్మసీ ఆర్డినేటర్ అశ్విన్, వివిధ విభాగాల అధిపతులు కుమార్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్ ఫీల్డ్ హైవేను రద్దు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నాగ్‌పూర్ నుండి అమరావతి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేను రద్దు చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన రైతులు వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేను బ్రౌన్ ఫీల్డ్ హైవేగా మార్చుకోవాలి లేదా ప్రతీ రైతుకు ఎకరాకు ఒక్కంటికి రూ.10కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. టోల్ రుసుములో 70శాతం వాటాను ఇవ్వాలన్నారు.లేని యెడల గ్రీన్ ఫీల్డ్ హైవేను పూర్తిగా రద్దు చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో నల్లపు దేవేందర్, బుక్క దేవేందర్, ధంశెట్టి నరసింగం, కానిగంటి రాజు, మాసాని మదార్, భాస్కర్, నల్లపు భిక్షపతి, భిక్షపతి, రాములు, రాంచందర్‌రావు, నర్సయ్య, రఘు పాల్గొన్నారు.



మెగా డీఎస్సీ నిర్వహించాలని నిరసన

నవతెలంగాణ-ములుగు

ప్రమోషన్ ద్వారా ఏర్పడ్డ ఖాళీలను ఈ డీఎస్సీలో కలిపి ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా 25వేల పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని సోమవారం అభ్యర్థులు ములుగు జిల్లా గ్రంథాలయం ఎదుట నిరసన చేపట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన 5089పోస్టులను రద్దు చేసి ఫిబ్రవరిలో 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను విడుదల చేసారు. కాగా టీచర్స్ ప్రమోషన్ వల్ల ఏర్పడ్డ ఖాళీలను ఈ డీఎస్సీకి జత చేసి 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని, అప్లికేషన్ చివరి తేదీ నుంచి డీఎస్సీ పరీక్షలకు కనీసం 45రోజుల సమయం ఇవ్వాలని అభ్యర్థులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్, ఉపాధ్యక్షులు కస్తూరి కష్ణవంశీ, కార్యవర్గ సభ్యులు కదరి రమేష్, పొరిక అశోక్, తండ రమ్య, ఎండీ అయేషా, అప్సాన ఎస్ కె అఖిల్, పి.ప్రశాంత్,శ్రీను, శశి తదితరులు పాల్గొన్నారు.



వర్షాలు కురవాలని జలాభిషేకం

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమద్ధిగా పండాలని మండల కేంద్రంలో సోమవారం గ్రామ దేవతలకు గ్రామస్తులు జలాభిషేకం చేశారు. వరుణుడు కరుణించి వర్షాలు పడాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచినేని రాజారావు ఆధ్వర్యంలో ఉదయం 7గంటలకు ఆలయానికి చేరుకొని ఖాళీ బిందెలతో మంగళవాయిద్యాలతో వాగులో పూజా కార్యక్రమాలు నిర్వహించి బిందెలతో నీటిని తీసుకొచ్చి గోదావిందరాజుల స్వామి, బొడ్రాయి వద్ద దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రైతు పెద్దలు మాచినేని బాబురావు, సాంబయ్య కొమ్మరాజు సత్యనారాయణ, ఆలూరి శ్రీను, హనుమంతరావు, బల్లేకారి రవి, పాలడుగు ఉమామహేశ్వరరావు, మాచినేని రాధ, చింతల సత్యనారాయణరెడ్డి, గూడవల్లి జయప్రకాష్, నర్రా శివాజీ పాల్గొన్నారు.

ములుగు సీఐ, ఎస్సైలకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-ములుగు



ములుగు పోలీస్ స్టేషన్‌లో సీఐగా శంకర్, ఎస్సైగా వెంకటేశ్వర్‌రావులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్య క్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

ఎన్పీడిసిఎల్ పరిధిలో..

సబ్‌స్టేషన్లు, ఫీడర్లలో కొత్తగా ఆర్‌టీఎంసి టెక్నాలజీ అమలు

ఒడిస్సాలో పూర్తయిన అధ్యయనం

పైలట్ ప్రాజెక్టుగా

చిన్నపెండ్యాల, నిడిగొండ సబ్‌స్టేషన్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్పీడిసిఎల్) పరిధిలోని సబ్‌స్టేషన్లు, ఫీడర్లకు ఆర్ఎంసిటి అనే కొత్త టెక్నాలజీని అమలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఈ టెక్నాలజీ ఒడిస్సా రాష్ట్రంలో అమలులో వుండడంతో కంపెనీకి చెందిన ఒక బృందం జూన్ 11, 12 తేదీలలో అక్కడికి వెళ్లి క్షేత్రస్థాయిలో నూతన టెక్నాలజీ ఫలితాలను అధ్యయనం చేసి వచ్చింది. ఈ బృందం ఇచ్చిన నివేదికకనుగుణంగా 'స్కోప్', 'షిండర్' అనే కంపెనీలకు జనగామ జిల్లాలోని చిన్నపెండ్యాల, నిడిగొండ 33/11 కెవి సబ్‌స్టేషన్లలో ఈ టెక్నాలజీని అమలు చేయడానికి అనుమతినిచ్చారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా కంపెనీ పరిధిలోని 5 ఉమ్మడి జిల్లాల్లోని 33/11 కెవి సామర్థ్యం కలిగిన 1,493 సబ్‌స్టేషన్లను, 33 కెవి ఫీడర్స్ 669, 11 కెవి సామర్థ్యం కలిగిన 6,460 ఫీడర్లను ప్రైవేటు కంపెనీలకు అప్పచెప్పడానికి రంగం సిద్ధమైంది. పైలట్ ప్రాజెక్టు నుండి వచ్చే ఫలితాలను బట్టి వెంటనే కంపెనీ ప్రైవేటు కంపెనీలకు టెండర్లను ఆహ్వానించనుంది.

తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎన్పీడిసిఎల్) పరిధిలో 33/11 కెవి సబ్‌స్టేషన్లు, 33 కెవి ఫీడర్లు, 11 కెవి ఫీడర్లలో లోడు, పవర్ ఫ్యాక్టర్, ట్రిప్పింగ్, బ్రేక్‌డౌన్‌లు, ఎల్సీలకు సంబంధించిన పూర్తి సమా చారాన్ని రియల్ టైమ్ మానిటరింగ్ అండ్ కంట్రోలింగ్ (ఆర్‌టిఎంసి) అనే నూతన టెక్నాలజీతో తెలుసుకోనున్నారు. ఈ టెక్నాలజీ మంచి ఫలితాలనిస్తే ఎన్పీడిసిఎల్ కంపెనీ పరిధిలో 5 ఉమ్మడి జిల్లాలు వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో వున్న సబ్‌స్టేషన్లు, ఫీడర్లలో ఈ టెక్నాలజీని అమలు చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఈ నూతన టెక్నాలజీతో కనిష్ట అంతరాయం సమయం, మెరుగైన సరఫరా, పర్యవేక్షణ ఫలితంగా పరికరాల జీవితకాలం పెరుగుతుంది. సబ్‌స్టేషన్ ఆటోమేషన్ టెక్నాలజీలపై అధ్యయనం, గ్రామీణ డిజిటల్ సబ్ స్టేషన్ స్థాయిని పెంచడంపై సాధ్యసాధ్యాల అధ్యయనం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కనిష్టస్థాయికి తగ్గించి నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి ఈ కొత్త టెక్నాలజీ ఉపయోగ పడుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

పైలట్ ప్రాజెక్టులుగా చిన్నపెండ్యాల, నిడిగొండ

రియల్ టైమ్ మానిటరింగ్ అండ్ కంట్రోలింగ్ (ఆర్‌టిఎంసి) టెక్నాలజీని అమలు చేయడానికి కంపెనీ 'స్కోప్', 'షిండర్' అనే కంపెనీలకు జనగామ జిల్లాలోని చిన్నపెండ్యాల, నిడిగొండ 33/11కేవీ సబ్‌స్టేషన్లను అప్పటించింది. ఈ రెండు కంపెనీలు ఈ రెండు సబ్‌స్టేషన్‌లలో నూతన టెక్నాలజీని అమలు చేసి నివేదికను కంపెనీకి అందించాల్సి వుంది. మంచి ఫలితాలు వస్తే తదను గుణంగా కంపెనీ పరిధిలోని సబ్ స్టేషన్లను, ఫీడర్లను అప్పగించడానికి టెండర్లను ఆహ్వానించనున్నారు.

ఒడిశాలో అధ్యయనం చేసిన బృందం

ఆర్‌టిఎంసి టెక్నాలజీని అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన టెక్నికల్ టీమ్‌కు ఇన్‌ఛార్జిగా డైరెక్టర్ వి. మోహన్‌రావు, ఐటి జీఎం జి. శ్రీనివాస్, ఆపరేషన్ జీఎం కె. గౌతంరెడ్డి, ఐటి డిఇ కె. అనిల్‌కుమార్, స్కాడా ఎడిఇ శ్రీకాంత్‌లను సభ్యులుగా నియమించారు. వీరంతా ఈనెల 11, 12 తేదీలలో ఒడిశాకు వెళ్లి టాటా పవర్ వెస్ట్రన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లో ఈ నూతన టెక్నాలజీని అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసి వచ్చారు. ఈ టెక్నాలజీ ద్వారా త్వరితగతిన సమస్యలను పరిష్కరించడం ద్వారా అంతరాయాల సమయాన్ని తగ్గించడం, తద్వారా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సరఫరా అందించడం సాధ్యమవుతుందని కంపెనీకి నివేదికను అందించారు. పైలట్ ప్రాజెక్టులో ఈ నూతన టెక్నాలజీ సత్ఫలితాలను ఇస్తే కంపెనీ పరిధిలోని సబ్‌స్టేషన్లు, ఫీడర్లకు ఈ టెక్నాలజీని అనుసంధానించనున్నారు.

సర్కిల్	33/11 కెవి సబ్‌స్టేషన్లు	33 కెవి ఫీడర్స్	11 కెవి ఫీడర్స్
హన్మకొండ	73	40	340
వరంగల్	74	33	334
జనగామ	77	45	361
జయశంకర్ భూపాలపల్లి	78	38	327
మహబూబాబాద్	64	32	320
కరీంనగర్	169	87	647
జగిత్యాల	116	41	536
పెద్దపల్లి	69	33	305
ఖమ్మం	125	52	544
భద్రాద్రి కొత్తగూడెం	75	31	303
నిజామాబాద్	211	97	962
కామారెడ్డి	136	56	546
ఆదిలాబాద్	50	18	198
కొమురం భీం	35	11	145
ఆసిఫాబాద్	35	11	145
మంచిర్యాల	54	24	240
నిర్మల్	87	31	352
మొత్తం	**1,493**	**669**	**6,460**

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-నర్సంపేట



ఆసుపత్రిని ఆశ్రయించే రోగులకు సత్వర నాణ్యమైన వైద్యం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం కలెక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులలో సందర్శించారు. వార్డుల్లో పరిస్థితులను పరిశీలించి అందిస్తున్న సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరిం టెండెంట్ గోపాల్ ను ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ఫార్మసీ విభాగాన్ని సందర్శించి మందుల స్టాక్ రికార్డులను పరిశీలించారు. రానున్న సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి, ప్రమాదాలను ఎదుర్కొన్న వారికి సత్వర చికిత్స అందించడానికి తగిన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిషన్‌నాయక్, విభాగాల డాక్టర్లు తదితరులు ఉన్నారు.

వర్షాకాలం దృష్ట్యా వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో జ్వరాలను నియంత్రించాలి : డీఎంహెచ్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు



జిల్లాలోని వైద్యులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, పారామెడికల్ సిబ్బంది రోగాల పట్ల అప్రమత్తంగా ఉండి జిల్లాలో జర్వాలను నియంత్రించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు, పారామెడికల్ సిబ్బందికి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉపకేంద్రాల్లో మౌలిక సదుపాయాల లభ్యత గురించి, మానవ వనరుల గురించి, ఆరోగ్య సేవలు విస్తతంగా అందించేందుకు కావాల్సిన సదుపాయాల గురించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు వైద్యాధికారులు, వైద్య సిబ్బందిచే తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. రాబోవు వర్షాకాలాన్ని దష్టిలో పెట్టుకొని వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని,హెడ్ క్వార్టర్స్ విడిచిపెట్టి వెళ్లకూడదని తెలిపారు. వరద ముంపు ప్రాంతాలలో క్లిష్టతరమైన గ్రామాల్లో గర్భిణులను దగ్గరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు తరలించాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ వైద్యాధికారులు తమ, తమ గ్రామాలను తరచుగా ఇండ్లను సందర్శించాలని, జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు, మలేరియా రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. మలేరియా అని నిర్ధారణ అయితే వెంటనే చికిత్స ప్రారంభించాలని, చికిత్స అనంతరం కూడా వారిని వారి కు టుంబ సభ్యులను సంద ర్శించాలని, వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కోవా లన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, తిరుపతయ్య, పాల్గొన్నారు.

ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక

జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొంచిచాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో ముంపు నివారణకు చేపడుతున్న అభివద్ధి పను లు, కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేప థ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దష్టిని సారించాలని సూచించారు. ముంపు ప్రాంతాలలో నివారణ కొరకు చేపట్టి పూర్తయిన, ఇంకా కొనసాగుతున్న పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్షించి వాటిని త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, మండలాల వారీగా రహదారులు, మైనర్ ఇరిగేషన్ పనుల పెండింగ్ వర్క్స్, ముంపు ప్రాంతాల వివరాలు సాయంత్రంలోగా నివేదిక సమ ర్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కష్ణవేణి పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలాన్ని గిరిజనులకు కేటాయించాలి

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని బొదాపురంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పాకలు వేసుకున్న అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బొదాపురం ఆదివాసీలు తహశీల్దార్ వీరభద్రప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇంటి స్థలం కోసం ఆదివాసీలు ప్రభుత్వ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను తహసీల్దార్ దష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయింపు చేయాలని పలుమార్లు అధికారులకు అదివాసీలు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అయినా అధికారులు స్పందించక పోవడంతో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆదివాసీలు నివాసం ఉంటున్న స్థలం ఆదివాసీలకు కేటాయింపు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండా శ్రీను,బొదాపురం ఆదివాసీలు పాల్గొన్నారు.



జాకారం విద్యార్థులకు బంగారు పథకాలు

నవతెలంగాణ-ములుగు

మార్చి 2024లో జాతీయస్థాయి ఆల్ ఇండియా యూత్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ కాంపిటీషన్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడమీ విజయవాడ వారు నిర్వహించిన ఆల్ ఇండియా యూత్ అండ్ చిల్డ్రన్స్ చిత్రలేఖనం పోటీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో నిర్వహించారని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జే యాదగిరి తెలిపారు. ఈ పోటీలలో జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొని అత్యుత్త ప్రతిభ కనపర్చి జాతీయస్థాయిలో ఆరు బంగారు పథకాలు, 3 వెండి పథకాలు గెలుచుకొని జాతీయస్థాయిలో జాకారం పేరును నిలబెట్టారన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థి సుమంత్, ఇంటర్మీడియట్ విద్యార్థి జె రిషిక్, ఎనిమిదో తరగతి విద్యార్థి అభిరామ్, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎల్ రాకేష్, ఎనిమిదో తరగతి విద్యార్థి శివరామకృష్ణ, ఇంటర్మీడియట్ విద్యార్థి కే కృష్ణప్రసాద్ బంగారు పథకాలు సాధించారు. వెండి పథకాలు సాధించిన వారిలో డి సాత్విక్ ఎనిమిదవ తరగతి,ఎం అవినాష్ యాదవ్ ఏడవ తరగతి,పి సిద్దేశ్వర్ ఆరవ తరగతి, జాతీయస్థాయిలో పథకాలను సాధించారు. విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే యాదగిరి,పిచ్చిరెడ్డి ,జెవిపి,శ్రీధర్ రావు,కే సురేష్ బాబు,పి రామ్ రెడ్డి, రవి,ఆర్ సత్యం,కే రామచంద్రర్ వై బాలకష్ణ, జె రాజు, వినోద్ కుమార్,జె.మమత,ఎం వినయ్ కుమార్, ఎం కుమారస్వామి, మహేష్ అభినందించారు.

ఇంటర్ సప్లమెంటరీలో రాష్ట్రంలోనే ములుగు ప్రథమస్థానం

జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ఇంటర్ బోర్డ్ అధికారులు ఈ నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం ప్రకటించగా ఇందులో ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మరొకసారి తమ సత్తా నిరూపించుకొని జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపారని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో 741 మంది పరీక్ష రాయగా 632 మంది ఉత్తీర్ణత సాధించి 85.29 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానం నిలిచారని, రెండో సంవత్సరం 232మంది పరీక్ష రాయగా 189మంది పాస్ కావడం వలన 81.49 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. రీవెరిఫికేషన్, రీకౌంటింగ్ కోసం అప్లై చేయదలచిన విద్యార్థులు https://tgbie.cgg.gov.in ద్వారా రూ. 600 చెల్లించి ఈ నెల 25నుండి 29 వరకు స్టూడెంట్ ఆన్లైన్ సర్వీసెస్‌లో అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు.

పూర్వ వీఆర్ఓలను రెవెన్యూశాఖలోకి తీసుకోవాలి



నవతెలంగాణ-సుబేదారి

పూర్వ విఆర్వోల ను రెవెన్యూ శాఖలోకి తీసుకోని, సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని విఆర్ఓల హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ భీష్మాచారి తెలిపారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికార వ్యవస్థ రద్దు చట్టం 2020 ద్వారా పూర్వ వీఆర్వోలను రీడెప్లాయిమెంట్ పేరుతో లాటరీ విధానంలో ఏకపక్షంగా, నియంతత్వంగా రెవెన్యూ శాఖ నుంచి తప్పించి, వేర్వేరు శాఖలకు బదిలీ చేయడంతో మా ఉద్యోగ జీవితాలు, హక్కులు కాలరాయబడిన విధానంపై హన్మకొండ జిల్లా కలెక్టరు ప్రావీణ్యను కలెక్టరేటులో కలిసి వినతిపత్రం సమర్పించారు. పూర్వ వీఆర్వోల సమస్యలను విన్న కలెక్టర్ వాటిని తెలంగాణ ప్రభుత్వం దృష్టికి నివేదించి, పరిష్కారానికి తన వంతుగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భీష్మ చారి మాట్లాడుతూ పూర్వ వీఆర్వోలను ప్రభుత్వానికి వెలుపల సొసైటీలు, మైనారిటీ పాఠశాలలు, గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లు, స్వయంప్రతిపత్తి గల సంస్థలులో నియమించారని అన్నారు. తత్ఫలితంగా 010 పద్దు ద్వారా జీతాలను పొందడం లేదని, వేతనం చందా చెల్లింపులు నిలిచిపోయాయని, దీంతో మా పదవీ విరమణ అనంతర సామాజిక భద్రత ప్రమాదంలో పడిందని అన్నారు. ఐఆర్‌లేదని, మా కుటుంబాలకు కారుణ్య నియామకాల వెసులుబాటు లేదని, ఆరోగ్యం, పిల్లల చదువుల విషయమై రాయితీ పొందే సౌకర్యం కోల్పోయామన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖలలో శాంక్షన్ డు పోస్టులు లేక జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన తోటమాలి, వంటమనిషి వంటి తక్కువస్థాయి పోస్టుల్లో నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం గిరిజన సహకార సంఘంకి బదిలీ అయిన 16 మందికి గత 22 నెలలుగా వేతనాలు లేవని, వారిలో కొందరు దయనీయ, అనారోగ్య పరిస్థితుల్లో చనిపోయి కుటుంబాలు దిక్కులేనివై కూలీకి వెళుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి మా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ భీష్మాచారి , మోహన్, అల్లే రాజేందర్ సంకేసి సతీష్, పాలాభిందెల రాజు, మానస, లింగన్న, విఆర్ఓలు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు వెంటనే ఇళ్ల పట్టాలివ్వాలి

- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్





నవతెలంగాణ-సుబేదారి

గత మూడు సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలు ఇండ్ల కిరాయి కట్టలేక ప్ర భుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న ప్రతి ఒక్కరికి 58 జీ వో ప్రకారంగా పట్టాలు, కరెంటు మీటర్లు, మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సీపీఎం నాయకులు గుడిసెవాసులతో కలిసి భారీర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట గంటపాటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ హనుమకొండ మహానగరంలో అనేక ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలలో అనేకమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈ భూములను భూ బకాసురుల నుండి రక్షించడంకోసం ఇల్లు లేని నిరుపేదలు, ఇండ్ల కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతున్న పేదలను సమీకరించి గత మూడేళ్లక్రితం సీపీఎంపార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కనీసం ఆ సెంటర్లలో మౌలిక వసతులైన కరెంటు, మంచినీరు, రోడ్డు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోయినా అక్కడే నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేకపోవడంతో దోమలు, పాములు, తేళ్లతో సహజీవనం చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే వీరందరికీ వ్యక్తిగత కరెంటు మీటర్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎక్కడైనా నివాసమున్నా షాపు పెట్టుకున్న వారికి కరెంట్ అధికారులు మీటర్లు ఇచ్చి చార్జీల రూపంలో డబ్బులు వసూలు చేస్తారని అలాగే ఈ పేదలు మీటర్లు ఇస్తే కరెంటుచార్జీలు కడతామని మీటర్లు ఇవ్వమని కరెంటు అధికారులకు మొరపెట్టుకుంటే కలెక్టర్ ఇవ్వద్దని ఆర్డర్ ఉందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇండెంట్‌బాండ్ పేరుతో గతంలో గుడిసెవాసులకు కరెంటు మీటర్లు ఇచ్చారని ఇప్పుడు కూడా అదే పద్ధతుల్లో మీటర్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే గత 15 ఏండ్లక్రితం నుండి నివాసముంటున్న భగత్‌సింగ్ నగర్, పెద్దమ్మగడ్డ, జ్యోతిబసు నగర్, సుర్జీత్ నగర్, ఎంఎస్ నగర్, ఇంజినీర్స్‌కోలోనీ, జ్యోతిరావుపూలే నగర్ తదితర కాలనీలలో, గత మూడేళ్ల నుండి నివాసముంటున్న గుడిసెవాసులకు జీ.ఓ 58 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు ఇందిరమ్మ పతకం క్రింద నిర్మించాలని ఆయన డిమాండ్ చేసారు. రాబోయే వర్షా కాలంలో కాలనీలు నీట మునగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం సీపీఎం జిల్లా నాయకత్వం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం రూపంలో వారి దష్టికి తీసుకు పోగా సమస్యలను పరిశీలిస్తానని, ఎన్‌పీడీసీఎల్ అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లాకమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జిల్లానాయకులు గాదె రమేష్, ఆలకుంట యాకయ్య, పెండ్యాల రవి, మంద మల్లేశం, కారు ఉపేందర్, కుక్కమూడి రవీందర్, వల్లెపు రాజు, లింగమూర్తి, నోముల కిషోర్, జంపాల రమేష్, బొట్ల కుమార్, శ్రీకాంత్, రమాదేవి, ఉమా, చంటి రవి,రాధికా, మంజుల, సంపత్‌లు పాల్గొన్నారు.

అసమానతల అంతానికి కేవీపీఎస్ కృషి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు
- జూలై 15 నుండి రాష్ట్ర సామాజిక చైతన్య తరగతులు



నవతెలంగాణ-నయీంనగర్

అసమానతల అంతానికి కులవివక్ష పోరాట సమితి అవిశ్రాంత పోరాటం సాగిస్తుందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పేర్కొన్నారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కేవీపీఎస్ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షత వహించగా స్కైలాబ్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరైప్రసంగించారు. రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దళితుల హక్కుల సాధన కోసం జూలై 15, 16 ,17 తేదీల్లో హనుమకొండ నగరంలో కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మతోన్మాద బీజేపీ పదేళ్ల పాలన దళితుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపైన 300రెట్లు దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, రాజ్యాంగం రద్దుకు అనేకరకాల కుట్రలు చేసినా దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టడంతో తోకముడిచిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతుందని, తద్వారా రిజర్వేషన్లను తుంగలోతొక్కి సామాజిక న్యాయాన్ని సమాధిచేస్తుందన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని కొనసాగించడానికి బిజెపి సైద్ధాంతిక కృషి చేస్తుందన్నారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు బీజేపీ పాలనకు అద్దం పడుతుందన్నారు.

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళితులకు బీజేపీ అన్యాయం చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతోందని దళితులు, మహిళలకు ఏమాత్రం రక్షణ లేని పరిస్థితులు వచ్చాయన్నారు. రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణకు దేశంలో వేల సంవత్సరాలుగా మేలుకొని ఉన్న కుల వ్యవస్థ, దాన్ని బలపరుస్తున్నచాతుర్వర్ణ వ్యవస్థను సమూలంగా నాశనం చేయడానికి, కుల నిర్మూలన దిశగా భారతదేశం పయనించడానికి ,సమగ్ర అవగాహన కల్పించడానికి కేవీపీఎస్ చైతన్య తరగతులు దోహదం చేస్తాయన్నారు. అనేక ప్రజా సామాజిక ఉద్యమాలకుచేయూతనిచ్చిన వరంగల్,హనుమకొండ ప్రజానీకం కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల జయప్రదానికి సంపూర్ణంగా సహకారం అందించాలని, సామాజిక ఉద్యమాలను బలపరచాలని స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర సామాజిక చైతన్య శిక్షణా తరగతుల కరపత్రాలను జిల్లా నాయకులతో కలిసిఆవిష్కరించారు.

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా మాజీ కార్యదర్శి టి.ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, దూడేపాక రాజేందర్, అర్షం రాంకీ, గబ్బెట రామ్‌కుమార్, గడ్డం అశోక్, కనకం కావ్యశ్రీ, బొట్ల కుమార్, విజయ రవి, జ్యోతి, సుభద్ర, పూజ కావ్య, నరేష్, సదానందం, దేవయ్యలు పాల్గొన్నారు.

ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య

నవతెలంగాణ-నయీంనగర్



ఈనెల 27న హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మున్నంగి రఘులు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 52వ, 53వ డివిజన్ లలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నూతన పీఆర్‌సీలో మున్సిపల్ కార్మికులకు రూ.26వేలు కనీస వేతనం నిర్ణయించాలని, జీవో నెంబర్ 1037 ప్రకారం మున్సిపల్ కార్మికులకు కేటగిరి వారిగా జీతాలు ఇవ్వాలని, 452 మంది కార్మికులకు, హార్టికల్చర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ.16,600లు ఇవ్వాలని, ప్రమాదంలో మృతిచెందిన మున్సిపల్ కార్మిక కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి వెంటనే ఉద్యోగం, నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ ధర్నాకు హనుమకొండ జిల్లాకి చెందిన కాజీపేట, హనుమకొండ, హసన్‌పర్తి మండలాలకు చెందిన మున్సిపల్ డివిజన్ల కార్మికులు ఉదయం 10గంటల వరకే కలెక్టర్ ఆఫీస్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, జిల్లా కమిటీ సభ్యులు అనిల్, కొర్నేలు, కార్మికులు పాల్గొన్నారు.

బూడిదగడ్డ ముంపు సమస్య పరిష్కారం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మండలంలోని 47వ డివిజన్ బూడిదగడ్డ ప్రాంతంలో సోమవారం ము న్సిపల్ కార్మికులు, రైల్వే సిబ్బంది అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువను శుభ్రం చేశారు. పూడుకుపోయిన డ్రైనేజీ వ్యవస్థతో చిన్నపాటి వర్షాలకే కాజీపేట మండలంలోని 47వ డివిజన్ బూడిదిగడ్డ ప్రాంతం మురుగు నీటితో మునిగి పోతుండడంతో స్థానికులు, కాంగ్రెస్‌నాయకులు సందెల విజయ్‌కుమార్ రైల్వే అధికారులు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో విజయ్‌కుమార్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పనులను రైల్వే అధికారులు రామకృష్ణ, దిగ్విజయ్, మున్సిపాలిటీ జవాన్ చంద్రమౌళి, వెంకటస్వామి, సత్య వరం మధుకర్, వంశీ, సదానందం, బూడిదిగడ్డ స్థానికవాసులు ముస్తాక్, రా జేందర్, వీరబాబు, ఇబ్రహీం, నర్సింగరావు తదితరులు పరిశీలించారు.

26న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 26న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ములుగురోడ్డులోని ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జేఎస్ఆర్ రియల్ ఎస్టేట్ తెలంగాణ, స్విగ్గీ, హైదరాబాద్‌లో రెండు కంపెనీల్లో 100 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మే ళా నిర్వహించబడు తుందని అభ్యర్థుల వయసు రియల్ ఎస్టేట్‌కు 18 ఏళ్ల నుండి 45 ఏళ్లు, స్విగ్గీ సంస్థకు 32 ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువత అర్హులుగా పేర్కొన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు కలిగిన వారికి రూ.14 వేల వేతనం, రియల్ ఎస్టేట్‌కు రూ.50వేలు కమీషన్ పొందుతారని వివరించారు. అర్హత ఆసక్తి గల యువతీయువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ ములుగు రోడ్, వరంగల్‌లో 26న బుధవారం ఉదయం 11గంలకు హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9848895937 లో సంప్రదించాలన్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దుచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద ప్రశాంత్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్,మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తాకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ నగరంలో విచ్చలవిడిగా ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు రెచ్చిపోతున్నారన్నారు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు అలాగే అక్రమంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విక్రయిస్తున్నార న్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు అంతేకాకుండా నగరంలో కొత్త కొత్త హోర్డింగ్‌లతోఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని స్కూల్స్, కాలేజీలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను నడుపుతున్నారన్నారు.

ఈ విషయంపై స్పందించి ఆ విద్య సంస్థలను గుర్తించి వాటి గుర్తింపును రద్దుచేలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జస్వంత్, సాయి, సందీప్, కళ్యాణ్, అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

మెడికో విద్యార్థులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మెడికో విద్యార్థులకు న్యాయం చేయాలని ఓసీ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. చింతగట్టు హోటల్ స్వా గత్ గ్రాండ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పేద విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని పోటీ పరీక్షలు నిర్వ హించాలన్నారు. జూన్ 23న నిర్వహించాల్సిన నీట్ పీజీ పరీక్ష వాయిదా వేయడం పట్ల ప్రభుత్వ తీరుకు ఆయన మండిపడ్డారు. తెల్లవారితేనే పరీక్ష ఉండగా రాత్రికిరాత్రే నీట్ పరీక్షను వాయిదా వేయడంవల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది పీజీ పరీక్షలు రాసే లక్షలాది విద్యార్థులు ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి దూర ప్రాంతాలకు వారి పేరెంట్స్‌తో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి పరీక్ష రాయడానికి వెళ్లి ఎంతో మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్టపోయారన్నారు. దేశంలో ఉన్న లక్షలాది పీజీ విద్యార్థులు లక్షలు ఖర్చు చేసి రాత్రింబవళ్ళు కష్టపడి చదివి ఎన్నో ఆశలతో పరీక్ష రాయడానికి వెళ్తే అకస్మాత్తుగా పరీక్షను రద్దుచేస్తే విద్యార్థులంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వారివారి తల్లిదండ్రులతో ఇంటికి తిరుగుముఖం పట్టడం సిగ్గు చేటన్నారు. ఈ తప్పిదానికి ప్రభుత్వం బాధ్యత వహించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలాగే పీజీ ఎంట్రన్స్ ఎగ్జామ్ ఎలా రద్దు చేశారో అదే మాదిరిగా నీట్‌యూజి ఎంట్రన్స్ ఎగ్జామ్‌ను కూడా రద్దు చేయాలని ప్రభత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కల్పించినా, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఈడబ్ల్యుఎస్ అమలు చేయాలని తీర్పు ఇచ్చిన గత ప్రభుత్వం నీట్ యూజీ, పీజీ కౌన్సిలింగ్‌లో సీట్ల భర్తీలో 10 శాతం ఈడబ్ల్యుఎస్ అమలు చేయలేదన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు సాయికృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ జు యులజీ విభాగం పార్ట్ టైం అధ్యాపకుడు డాక్టర్ సాయికృష్ణ లేడ్ ఆస్ట్రేలియాలో నిర్వహించే అంత ర్జాతీయ సదస్సుకు జూన్ 26 నుండి జులై 24 వరకు జు యులాజికల్ క్షేత్రపరిశోధనలో పాల్గొనడానికి నిర్వహకులకు నుండి ఆహ్వానం అందింది. ఇందుకు డాక్టర్ సాయికృష్ణ, మంగళవారం ఆస్ట్రేలియాకు బయలుదేరతారు. ఇంతవరకు డాక్టర్ కె.సాయికృష్ణ ఆస్ట్రేలియా, సింగపూర్ టర్కీ మొదలగు దేశాలలో నిర్వహించే అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పత్రాలను సమర్పించాడు. అంతేకాక 17 పరిశోధన దేశ అంతర్జాతీయ పత్రాలను ప్రచురించాడు.

రీసెర్చ్ సూపర్వైజర్ విభాగదిపతి రీసెర్చ్ ప్రొఫెసర్ ఆర్. మల్లికార్జున రెడ్డి తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,రిజిస్టర్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, జుయులజీ విభాగం అధ్యాపకులు, నాన్ టీచింగ్ పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

సీపీఎం ఆధ్వర్యంలో నాయినికి వినతిపత్రం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

29వ డివిజన్‌లో 25 ఏళ్లుగా దేవాదాయ భూముల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు రఘునాథ్‌కాలనీ 380 కుటుంబాలకు ఓఎస్‌నగర్ కాలనీ 275 కుటుంబాల పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని క్యాంప్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించిన సీపీఎం రామన్నపేట ఏరియా కమిటీ, ఏరియా కార్యదర్శి సింగారాపు బాబు, ఏరియా కమిటీ సభ్యులు ఆరూరికుమార్, శాఖాకార్యదర్శులు దామెర,శ్రీనివాస్,బోయపల్లి గాలయ్య, దాసరోజు చరమందచారి, అనురాసి శంకర్, సూరం కుమార్, బుచ్చిరాములు, దరిపెల్లికుమార్, మాదాసివీరస్వామి, ఇనుముల కిరణ్ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పశుపెంపకందారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువై ద్యాధికారి డాక్టర్ ధర్మానాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి రెండువారాల పాటు మండలంలోని అన్నిగ్రామాల్లోని ఆవులు, దుక్కిటెద్దు, 3 నెలలు పైబడిన ఆవు, దూడలకు ఉచితంగా ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ లంపి స్కిన్ వ్యాధికి గురైన పశువులు ఒంటిపై దద్దుర్లు ఏర్పడి, జ్వరం రావడంతో పాల దిగుబడి తగ్గడం, పశువు నుండి పశువుకు సోకేలక్షణాలు కలిగి రైతుకు ఆర్థికనష్టాన్ని కలిగిస్తుందన్నారు. టీకా ద్వారా ఏర్పడిన నిరోధక శక్తి పశువులకు ఒక ఏడాది పాటు రక్షణ కలిగిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని పశువులు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి కోరారు.

విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ బుడగజంగాల కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సేవా భారతి వరంగల్ విభాగ్ ముల్కనూర్ శాఖ ఆధ్వర్యంలో బ్యాగ్స్, పరీక్షల ప్యాడ్‌లు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సురేందర్, సేవా భారతి ప్రముఖ నామసాని రాంబాబు, సభ్యులు డాక్టర్ దార్న అరుణ్, దొంగల కొమురయ్య, కర్ణకంటి రమణ, చిత్తారి శ్రీను, అజయ్, శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య ప్రణాళిక నూతన అధ్యక్షురాలుగా పద్మజరాణి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక నూతన అధ్యక్షురాలుగా విభాగ సహా ఆచార్యులు డాక్టర్ వై.పద్మజరాణిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేసారు. డాక్టర్ పద్మజ రాణి ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య ఎం.శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ పద్మజరాణిని అభినందించారు.

బొగ్గుగనుల వేలం వెంటనే నిలిపివేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని తక్షణమే ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గుగనుల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గనులవేలంపై రాజ్యసభలో ప్రత్యేకచర్చ జరపాలన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పక్షాలు పార్టీలు ఈ అంశం పై జోక్యం చేసుకోవాలని అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుని గనుల వేలం ద్వారా జాతి సంపద ప్రైవేట్ వ్యక్తుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం చేస్తుందని అదే విధంగా ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో జక్కు రాజు, కర్రే లక్ష్మణ్, గుంటిరాజేందర్, ఆర్.పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మార్నేని పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలువురి కుటుంబాలను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి నర్సమ్మ, తాటికాయల సామెల్, పోలేపాక కొమురమ్మలు ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న రవీందర్‌రావు మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న 100 సీట్లను భర్తీ చేయడానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వార్డెన్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు 100 సీట్లు భర్తీ చేయడానికిగాను జూలై 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ కోరారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్ కార్డు, బోనోఫైడ్ సర్టిఫికెట్, రెండు పాస్‌ఫోటోలు, కులం,ఆదాయం ధృవీకరణ పత్రాలతో హాస్టల్లో సంప్రదించాలన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన మార్త వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయనతోపాటు 1995 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న మిత్రబృందం సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.7500లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం వజ్రం, చెలుమల్ల మాధవరెడ్డి, గడ్డం సంతోష్, తాటికంటి రోశాలు, యాలాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వారంరోజుల్లో ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి : కలెక్టర్ రాహుల్‌శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్నిశాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయాశాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి నటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని ఆ దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాల ని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని అన్ని శాఖల అధికారులు నిర్దేశిత సమయానికి హాజరు కావాలని తెలిపారు. అధికారులు సమయపాలన పాటించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి ప్రజావాణి నుండి మన జిల్లాకు 135 ఫిర్యా దులు సిఫారసు చేసారని రానున్న వారంలో పరిష్కరించాలని పెండింగ్ ఉంచొద్దని అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 28న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 28న జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఎంపికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా క్రీడల అధికారిని ఆదేశించారు. మరిన్ని వివరాలకు 9618022096, 8328577652 నంబర్లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి సిహెచ్ రఘు, విద్యాశాఖ అధికారి ఎస్ రాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు



మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసిలు అందిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని నాచారం గ్రామానికి మహ్మద్ సిద్దిక్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్యఖర్చుల కోసం సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.50 వేల ఎల్‌ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఇందుకు బాధితురాలు కుటుంబం మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ చేతులు మీదుగా సోమవారం 41 మందికి అందులో 32 మంది పురుషులు, 9 మంది స్త్రీలకు సింగరేణి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగం పొందడం గొప్ప అదృష్టమని, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సంస్థలో రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలన్నారు. ఉద్యోగం పొందినందుకు కృతజ్ఞతగా అటు తల్లిదండ్రులకు, ఇటు సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆర్థికక్రమశిక్షణ అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎస్.జోతి ఏజీఎం, అజ్మీర తుకారం డీజీఎం(పర్సనల్), డివైపిఎంలు జి.రాజు, శ్యాం ప్రసాద్, మౌనిక ఏవో (ఫైనాన్స్) యూనియన్ నాయకులు మోట పలుకుల రమేష్ (ఏఐటీయూసీ), జోగ బుచ్చయ్య (ఐఎన్టియుసి) తదితరులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం, మల్హర్ మండలాల సరిహద్దుల్లోని బస్వాపూర్ గ్రామ పరిధిలోగల ప్రదాన రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ భారీగా లికెజై వృథాగా నీరు పోతుంది. ఏజెన్సీ గ్రామాల్లో తాగునీరు సరిపడా రాక ప్రజలు అల్లాడుతుంటే, ఇక్కడ మాత్రం నీరు వధాగా పోతున్న సంబంధించిన గ్రిడ్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని లికేజైన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎర్రచెరువు వద్ద అధికారుల సర్వే

నవతెలంగాణ-మహదేవపూర్



చిన్నకాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మహదేవపూర్ మండలం మహదేవపూర్ గ్రామంలోని సోమవారం ఎర్రచెరువు పిటిఎల్ ఏరియాను రెవెన్యూ, ఇరిగేషన్ , ఫారెస్ట్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలించారు. ఈ జాయింట్ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, నీటిపారుదల శాఖ డీఈలు, ఏఈలు ఫారెస్ట్ అధికారి కమల, ఫారెస్ట్‌సెక్షన్ ఆఫీసర్లు అరుణ్‌తోపాటు బీట్ ఆఫీసర్లు సర్వేయర్ రమేష్, ఆర్ఐ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రాష్టంలో ఎన్నడూ లేనివిధంగా దేశంలో ఎక్కడాజరగని వి ధంగా ఒకే దఫాలో రూ.2 లక్షల రై తు రుణమాఫీ చేయడం పట్ల రైత న్నలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. సోమవారం భూపాలపల్లి మండ లంలోని గొర్లవీడులో రైతువిభాగం మండల అధ్యక్షుడు మందల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామి నేని రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కళ్ళలో ఆనందం చూడాలని భావిస్తుందని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు కృతజ్ఞతలు తెలిపి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గొర్లవీడు మాజీ సర్పంచ్ తాటికంటి శంకరయ్య, నలిమేల రమేష్, రమేష్,చాట్ల రవికుమార్, బాస్కారి కమలాకర్, రవి, చిరంజీవి, కుమార్‌లు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 1993-94లో పదవ పూర్తి చేసిన బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమవంతుగా రూ.15,216 వేలు సోమ వారం హెచ్‌ఎం మల్కా భాస్కర్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో డిమ్యాల భాస్కర్, పైడాకుల సంపత్, రమేష్, బొంతల రాజు, కుంట సది, గర్రెపల్లి రమేష్, బూర్ల శ్రీను, పులిగంటి రామన్న, బండి రాజశేఖర్, వేముల సదానందం పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గుగనుల వేలం నిలిపివేయాలి

- సింగరేణికి నేరుగా బొగ్గుబ్లాక్‌లను కేటాయించాలి
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం నిలిపివేయాలని సింగరేణికే నేరుగా బ్లాక్ లను కేటాయించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. ఈనెల 28న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు. సోమవారం జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్‌కాలనీలో శ్రామిక భవనంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్‌పెల్లి బొగ్గుబ్లాక్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నదన్నారు. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి అన్నారు. సహజంగానే శ్రావణపెల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం ఇస్తుందన్నారు. ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బీఆర్‌ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించిందన్నారు. మన రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయం అన్నారు. పైగా సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారని విమర్శించారు.

దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారని తెలిపారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీనపడి దానిమీద ఆధారపడినటువంటి ప్రజలు, కార్మికులు అన్యాయానికి గురయ్యే అవకాశం ఏర్పడిందన్నారు.

సింగరేణి ఉంటేనే టిప్పర్లు నడుస్తాయి, సింగరేణి ఉంటేనే లారీలు నడుస్తాయి, సింగరేణి ఉంటేనే వ్యాపారాలు నడుస్తాయి. సింగరేణి ఉంటేనే మనగడ కొనసాగుతున్నదారు. ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఇతర ప్రజలు దానిమీద ఆధారపడి బతుకుతారన్నారు. అలాంటి సిరుల తల్లిని సింగరేణి కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందనిస్పష్టం చేశారు.

ఈనెల 28న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే భారీ ధర్నాలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడప శేఖర్, కాపురం కిరణ్, లక్ష్మయ్య, కలమహేందర్, వంగాల విజయలక్ష్మి, కే.రజిని, ఉషారాణి, సారమ్మ, రజాక్, సోమయ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జీఎస్ఆర్







నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళల అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌కాలనీలో రూ.27.60 లక్షలతో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ (సీఆర్సీ) భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అంతకుముందు పలువురు మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, పూల బొకె అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని, మహాలక్ష్మి పేరిట ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలోనే 55 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.2500 అందించేలా కసరత్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్పర్సన్ ఎస్ వెంకటరమణ సిద్దు, మెప్మా జిల్లా అధికారి రాజేశ్వరి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ముంజల రవీందర్, చల్ల రేణుక, కొరిమిల్ల రజిత శ్రీనివాస్, ఉడుత సరోజన రాయమల్లు, మున్సిపల్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు గాంధీనగర్ గ్రామంలో రూ.10లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, మైలారం గ్రామంలో రూ.50లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ.9లక్షలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రజా సంక్షేమం, గ్రామాల అభివద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని గిద్దెముత్తారం గ్రామం నుంచి కాల్వపల్లి వరకు 2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన బీటి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మరిన్ని హామీలను ఖ చ్చితంగా నెరవేరుస్తామన్నారు. ప్రజలకు ఎలాంటిసమస్యలున్నా నిర్భయంగా తెలపాలని వాటిని పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈలు వెంకటేశ్వర్లు,రవికుమార్,ఏఈ నరిగే తిరుపతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి,టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ పులి సునీత అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండాను అంతం చేయడం ఎవరి వల్ల కాదు : పోలం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి వల్ల కాదని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ అన్నారు. సోమవారం సిపిఐఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యం లో కారల్‌మార్క్స్ కాలనీ శ్రామిక భవన్‌లో నిర్వహిస్తున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు గడప శేఖర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పోలం రాజేందర్ పార్టీ విశిష్టత పాఠం బోధించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో, భారతదేశంలో ఎర్రజెండాను అంతం చేయాలని అనేకమంది సామ్రాజ్యవాదులు పెట్టుబడిదారులు, భూస్వాములు సంపన్నులు అనేక రకాల ప్రయత్నాలు చేశారన్నారు అయినా అంతం చేయడం ఎవరి వల్ల కాలేదని కాబోదని అన్నారు. ఎందుకంటే సమాజంలో దోపిడీ ఉన్నంతవరకు శ్రమకు దగ్గర ఫలితం రానంతవరకు ఆర్థిక అసమానతలు ఉన్నంతవరకు ప్రజా సమస్యల పైన రాజీలేని పోరాటం ఎర్ర జెండా చేస్తూనే ఉంటుందని హితవు పలికారు. అదేవిధంగా ఎర్రజెండానే పేదలకు అండఅన్నారు. ఎర్రజెండా పార్టీలే ప్రజా సమస్యల పరిష్కారానికి ముందు ఉంటాయన్నారు. బూర్జువ పార్టీలు పెట్టుబడిదారులు ప్రజల శ్రమని దోచుకుని లాభాలు గడిస్తున్నారన్నారు.



ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాకు ఆదరణ పెరుగుతుందని అదేవిధంగా భా రతదేశంలో కూడా సిపిఎం పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని వారు గుర్తు చేశారు, కార్మికులు రైతులు యువజనుల విద్యార్థుల మహిళల దళితులు, ఆదివాసీ గిరిజనులపక్షాన వారి సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నది సిపిఎం పార్టీ అన్నారు. సిపిఎం పార్టీ ఈ దేశంలో అధికారంలోకి వస్తే పెట్టుబడిదారి చేతుల్లో ఉన్న సంపద పరిశ్రమలు ఉత్పత్తి పరికరాలు మొత్తం ప్రజలపరం చేస్తుందని ప్రజల మధ్య ఆర్థిక సమానత్వాన్ని తీసుకొస్తుందని, విద్య వైద్యం ఉపాధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలని నెలకొల్పి బలోపేతం చేస్తుందని, సమసమాజ స్థాపనే పార్టీ లక్ష్యం అని అందుకోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, వంగాల విజయలక్ష్మి,ఆకుదారి రమేష్, మేకల మహేందర్ లతోపాటు 150 మంది పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

నగరంపల్లి భూ నిర్వాసితులపై సింగరేణి జీఎం ఆగ్రహం

- తమాషాలు చేస్తున్నారా ఎక్కువ మాట్లాడితే జైలుకు పంపిస్తా
- బయటికి వెళ్లకపోతే సెక్యూరిటీ వాళ్లతో గెంటిస్తా
- రైతుల పట్ల జీఎం దురుసు ప్రవర్తన

నవతెలంగాణ-గణపురం



నగరంపల్లి భూనిర్వాసితులపై సింగరేణి జీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా మాట్లాడారు. తమాషాలు చేస్తే జైలుకు పంపిస్తానని సింగరేణి జీఎం నగరంపల్లి భూ నిర్వాసితులను ఇష్టం వచ్చిన రీతిలో దుర్భాషలాడాడు. పూర్తి వివరాల్లోకి వెళితే నగరంపల్లి శివారులోని ఓసి-3 పరిధిలో ఉన్న 318/26,3,4,6 సర్వే నెంబర్ లోని 6 ఎకరాలభూమికి సంబంధించిన పరిహారం విషయమై గత రెండేళ్లకు పైగా రైతులు గొర్రె రవి, గొర్రె బాలరాజు, వంగ పోచయ్య, మొర్రి నాగరాజు, బండారి నాగరాజు, కొండం బక్కయ్య, అంబుల రవి, మాదాడి రాజేందర్ రెడ్డిలు రెవెన్యూ, సింగరేణి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో బాధిత రైతులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలిసి పరిస్థితి వివరించారు. ఈ విషయమై స్పందించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే సింగరేణి జీఎంకు ఫోన్ చేసి పరిహారం అందని రైతులు మిమ్మల్ని కలుస్తారని వారికి న్యాయం చేయాలని ఫోన్ లో చెప్పడంతో సంబంధిత రైతులు సింగరేణి జీఎం కార్యాలయానికి వెళ్లారు వారు జీఎం కార్యాలయానికి వెళ్లిన వెంటనే జీఎం తీవ్రంగా స్పందిస్తూ వారిని దుర్భాషలాడుతూ మీరు ఎక్కువ చేస్తే జైలుకు పంపిస్తానని ఇప్పటికే మీపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని భూములకు సంబంధించిన విషయం మమ్మల్ని అడగొద్దని రెవెన్యూ వాళ్ళ వద్దకు వెళ్ళమని హెచ్చరించారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే సెక్యూరిటీ వాళ్లతో బయటికి గెంటిస్తానని తీవ్ర పదజాలంతో రైతులపై విరుచుకుపడ్డారు. కనీసంరైతుల సమస్యను కూడా వినకుండా ఎమ్మెల్యే చెప్పినప్పటికీ రైతులను తీవ్రంగా అవమానించాడు.

జీఎం బెదిరించడంతో రైతులు బయటకు వచ్చి వారి బాధను వెళ్ళబోసుకుంటూ తాము రెండేళ్లకు పైగా అధికారుల చుట్టూ తిరుగుతున్న తమ సమస్యను పట్టించుకోవడంలేదని అవసరమైతే కోర్టుకు వెళ్తామని సింగరేణి జీఎం పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ ప్రాణాలు పోయిన పర్వాలేదు తమ పొలాల్లో పనులు అడ్డుకుంటామని ఎవరు వస్తారో చూస్తామని రైతులు సింగరేణి అధికారులను హెచ్చరించారు.

బాధితులకు అండగా నిలవాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుపై విచారణ జరిపి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై 15 మంది బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజాదివాస్‌లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసుస్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతిఅంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగాన్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలన్నారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల, కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి

- ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతూ పరిష్కరించాలని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు సూచించారు. సోమవారం మండల కేంద్రమైనతాడిచెర్లలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన ఎంపిడిఓ శ్యాంసుందర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు నెలల ప్రగతిపై వివిధ శాఖల అధికారులతో నివేదికలను సమావేశంలో చదివి వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని వైద్యాధికారికి సూచించారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని అధికారులను కోరారు. సమావేశానికి ఎక్కుశాతం అధికారులు గైర్హాజరుకావడంపై ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, ఎంపిటిసి సభ్యులు మల్క కవిత మోహన్ రావు, రావుల కల్పన మొగిలి, కో-ఆప్షన్ సభ్యులు ఆయూబ్‌ఖాన్, తహశీల్దార్ రవికుమార్, ఏవో సుధాకర్, ఏపిఎం కమల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా ఉంటాం

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

అనాథ పిల్లలకు అండగా ఉంటామని ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షుడు అయిలి మారుతి అన్నారు. సోమవారం తాడిచెర్ల, మహాదేవపూర్‌లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని నిరుపేద, అనాథ పిల్లలు ఎవరయినా ఉంటే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సంస్థ దష్టికి తీసుకరావాలని కోరారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వారిని ఉచితంగా చదివించి వారికి ఉన్నత భవిష్యత్తు కోసం పూర్తి బాధ్యతలు తీసుకొని వైద్యం, విద్య వసతులు ఉచితంగా అందజేస్తామన్నారు.తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు.భూపాలపల్లి, ములుగు జిల్లాల వారికే ఈ అవకాశం ఉందన్నారు.పూర్తి వివరాలకు సెల్ నేంబర్లకు 9391075767, 7095203260 సంప్రదించాలని కోరారు.

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఎవరో.?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ ఎవరో అనే సందేహాలు సొసైటీలో సభ్యత్వం ఉన్న దాదాపు 3వేల మంది రైతుల్లో వెలువడే ప్రశ్న. మొన్నటి వరకు చైర్మన్ గా కొనసాగిన చెప్యాల రామారావు కెడిసిసి బ్యాంకులో గహరుణం సకాలంలో చెల్లించక డిపాల్టర్ కావడంతో సహకారచట్టం 1964 యాక్ట్ ప్రకారం ఇటీవల భూపాలపల్లి జిల్లా డిసిఓ శైలజ అనర్హత వేటువేసి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో ఇదే చైర్మన్ అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్ అయినప్పుడు, వైస్ చైర్మన్ గా ఉన్న మల్కా ప్రకాష్‌రావుకు చైర్మన్‌గా బాధ్యతలు డిసిఓ కార్యాలయ అధికారులు అప్పజెప్పారు. కోర్టు స్టేతో సంవత్సరం కాలానికి రామారావు మళ్ళీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన రామారావు కొన్ని నెలలకే డిఫాల్టరై అనర్హత వేటు పడింది. ప్రస్తుతం వైస్ చైర్మన్ గా కొనసాగుతున్న ప్రకాష్‌రావు ఇటీవల వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లుగా డిసిఓ కార్యాలయం నుంచి విశ్వసనీయ సమాచారం.

చైర్మన్‌పై అనర్హత వేటు, వైస్ చైర్మన్ అనూహ్యంగా రాజీనామా చేయడం ఇలా రెండు సంఘటనలు వెనువెంటనే జరగడంతో అసలు చైర్మన్ ఎవరిని వరించునో అనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఈ సందిగ్ధతకు సమాధా నం మాత్రం నేడు మంగళవారం తాడిచెర్ల పిఏసిఎస్ కార్యాలయంలో డిసిఓ నిర్వహించే ఎంసి మీటింగ్‌లో చైర్మన్ కుర్చీలో ఎవరు కూర్చుంటారో ? తేలనుంది.

భర్త వేధింపులతోనే పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

భర్త పెట్టే వేధింపులు భరించలేకనే కర్కపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఆత్మహత్య చేసుకున్నట్లు విచారణలో తేలిందని ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కర్కపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రావణి గాంధీనగర్ గ్రామంలో అద్దెకు ఉండి ప్రతిరోజు డ్యూటీకి వెళ్లి వచ్చేది. ఈ క్రమంలో ఆమె భర్త నరేష్ శ్రావణిని ప్రతిరోజు వేధించేవాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావణి 22న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో శ్రావణి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ తన అల్లుడు నరేష్ పెట్టే వేధింపులు భరించ లేకనే ఆత్మహత్య చేసుకుందని పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో భర్తే శ్రావణి మతికి కారణమని తేలడంతో 306 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్ఐ వివరించారు.

మద్యంషాపులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కాళేశ్వర గ్రామంలో ప్రభుత్వం అధికారికంగా రెండు మద్యం దుకాణాలను ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. అయితే మద్యం దుకాణాల టెండర్ దక్కించుకున్న యజమానులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడి రెండు మద్యం దుకాణాల నుంచి అక్రమంగా మహారాష్ట్రకు మద్యాన్ని పెద్దఎత్తున సరఫరా చేస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే మద్యం దుకాణాలో కొన్ని రకాల మద్యం కింగ్ ఫిషర్ బీర్లు, ఐబి, ఓసి క్వార్టర్లు అందుబాటులో ఉంచకుండా ఆ మద్యాన్ని అంతా బెల్టు షాపులకు అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణి లో వినూత్న రీతిలో దరఖాస్తు చేసి విన్నవించాడు. కాళేశ్వరం యువకుడు కోల మహేష్ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు విచారణకు ఆదేశించారు. మద్యం ప్రియులకు అందుబాటులో సరైన మద్యం అందుబాటులో లేకుంటే సంబంధిత షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నవతెలంగాణ
4
మహబూబాబాద్
మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు..

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల పరిధి లోని చెట్ల ముప్పారం శివారు పెద్ద తండాలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్తు సరఫరా చేసే తీగలు కిందికి వేలాడుతూ ప్రమాద ఘంటికలు మోగుతున్నా యని రైతులు వాపోతున్నారు. పెద్దతండ గ్రామంలోని బానోతు అశోక్ పొలంలో హెల్టీ లైన్ విద్యుత్తు తీగలు చేతికి అందె ఎత్తులో ఉన్నాయని, సరి చేయాలని కోరుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం పొలాల్లో దుక్కులు దున్నేందుకు ట్రాక్టర్లు, దుక్కిటీ ఎడ్లు వేల్లగా తీగలు తాకుతున్నాయని డ్రైవర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దగ్గరలో ఉన్న కర్రతో విద్యుత్తు తీగలను పైకి లేపి భయం..భయంగా పనులు చేసుకుంటున్నారు. విద్యుత్తు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ఐరన్ లోడ్ తో వెళుతున్న వాహనం పైనుంచి కూలిన ఐరన్ రాడ్స్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంలో వరంగల్ నుండి ఖమ్మం రహదారిపై అన్నారం క్రాస్ రోడ్డు వద్ద ఓవర్ లోడుతో వెళు తున్న ట్రాలీ డ్రైవర్ సడన్ గా బ్రేకు వేయడంతో ఓవర్ లోడు లో ఉన్న ఐరన్ రాడ్లు ఒకేసారిగా ముందుకు పడ్డాయి.దీంతో రోడ్డు మొత్తం ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తృటిలో ఘోర ప్రమాదం తప్పడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజలకు హాని కలిగించేలా, ఓవర్ లోడ్ వేసుకొని నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశాల నుండి ఇలాంటి వాహనాలను నడుపుతున్నా అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం గమనర్హం. ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా రవాణా చేస్తున్న ఇలాంటి వాహనాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వారికి అన్ని రకాల వసతులకు అనుకూలంగా ఉన్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరానికి అడ్మిషన్లు పొందాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగేకుటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు విశాలమైన తరగతి గదులు అధునాతనమైన లాబరేటరీలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఆటలు మరియు జాతీయ సేవలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ అనేక వసతులతో కూడిన నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరి వారి ఉజ్వల భవిష్యత్తుకు చక్కటి మార్గం వేసుకోగలరని కోరారు ఈ కళాశాలలో అన్ని రకాల కోర్సులు ఉన్నాయని వీటిని ప్రతి ఒక్కరు సద్వి చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ముక్కెర ప్రకాష్ బాబు కందికొండ బాబు భూక్య నాగేశ్వరరావు కక్కర్ల రామ్మూర్తి కూన సతీష్ ఆనమాల్ల సుధాకర్ దేశెట్టి యాకన్న ధూపటి శ్రీనివాస్ పాల్గొన్నారు

విద్యార్థులకు టై , బెల్టులు అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని ఎంపిపిఎస్ కల్వల సోమవారం విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులను అంద జేశారు. కార్యక్రమానికి జెడ్పీహెచ్ఎస్ కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ కల్వల పాఠశాలలకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రభుత్వం ఉచిత ఏకరూప దుస్తులు ఇచ్చినప్పటికీ కొంత అంతరం ఉందని గమనించి ఆ అంతరాన్ని తగ్గించుటకు పీఎస్‌హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు టై, బెల్టులతో పాటు పాఠశాల టీషర్టులను , వ్యక్తిగత ఐడి కార్డులను కూడా త్వరలోనే అందిస్తామని, విద్యార్థులకు నాణ్యమైన త్రాగునీరు కొరకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎపిపిసి చైర్మన్ మార్గం మౌనిక పాఠశాల ఉపాధ్యాయ బృందం రౌతు లక్ష్మీనారాయణ, గట్ల గోవర్ధన్,ఒంటెల సుమలత,చాపర్తి స్వరూప, పారుపల్లి ఉమేశ్వర్,సాంబరాజు పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

నవతెలంగాణ -కేసముద్రం రూరల్



మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రైతు రాజ్యస్థాపన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, తెలంగాణను అభివద్ధిలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతాడని అల్లం నాగేశ్వరరావు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగం కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన విధా నమని మరోసారి నిరూపణ చేసినందుకుగాను రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయం తెలంగాణ రైతంగానికి ఎంతో ఆర్థిక భరోసానిస్తుందనీ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందించి ప్రజల మదిలో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రునాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిరి సురేందర్, చిదురాల వసంతరావు,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,మాజి ఉపసర్పంచ్ వెంకన్న, ఎండి అయుబ్ ఖాన్, ముజ్జు, తరాల సుధాకర్, కాముని కుమారస్వామి,అల్లం నిరంజన్,బాధవత్ సుమన్,ఎండి నవాజ్,బనిశెట్టి వెంకటేష్,బోడ విక్కి, రాంచందర్,సుందర్ వెంకన్న,ప్రభు,ఎండి నూరోద్దీన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో 6,7 తరగతి అడ్మిషన్లు పరీక్ష

- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఆదర్శ ప్రభుత్వ 6,7 తరగతి ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థుల నుండి పరీక్షలు ఈనెల 27వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు పరీక్షలు నిర్వహిస్తున్నామని మండలంలోని వివిధ గ్రామాల చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆదర్శ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

దశ దినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుల్లయ్య

నవతెలంగాణ - ఇనుగుర్తి



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ దీకొండ ఐలయ్య దశదినకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పాల్గొన్నారు. ఐలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, బీఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రయ్య, గండు నాగన్న, కాంగ్రెస్ నాయకులు చిన్నాల కట్టయ్య, కావటి నరసయ్య, సిపిఐ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

నవతెలంగాణ -పెద్దవంగర:



ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి ఏఎస్సై విజయ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్మనబోయిన రాజు (26) పొలం సాగుతో పాటుగా, గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం కూడా గొర్రెలను తన వ్యవసాయ బావి వద్దకు మేపుకుంటూ వెళ్ళాడు. అక్కడ దాహం వేయడంతో తన బోరు ఇనుప పైపును ఒక చేత్తో పట్టుకుని నీటిని త్రాగబోయి, ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఉన్నచోటే కుప్ప కూలాడు. చుట్టూ పక్కల వారు గమనించి వచ్చి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య రవళి, రియాన్ష్ 11 నెలల బాబు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

- ఎమ్మెల్యేలు మురళి నాయక్‌కు, యశస్వినికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్





మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాల ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసం హరించుకోవాలని ఎమ్మెల్యేకు తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ ఆదేశించాలని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సువర్ణపు సోమయ్య, సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న, పట్టణ నాయకులు తోట శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కార్మికులు కాగితపు శ్రీనివాస్, ముత్యం మహేష్, ముత్యం మహేష్, గుర్రాల పుష్పరాజ్, పుచ్చకాయల జగన్, దూపటి శ్రీను, డి వెంగళరావు, పార్శంది కష్ణ, జోగు శ్రీను, అవుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై 26న కలెక్టరేట్ ధర్నా

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారిని తక్షణం పర్మనెంట్ చేయాలని, అంతవరకు వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ నుండి కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్ లు కోరారు.

తొర్రూరు : మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులం దరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, కొమ్ము దేవేందర్ లు కోరారు. తొర్రూర్ మున్సిపాలిటీలో సిఐటియు అనుబంధ సంఘం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దృష్టికి తీసుకుపోగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, నాయకులు అరవపల్లి వెంకన్న, రాజశేఖర్, శ్రీరామ్, నరసయ్య, సోమక్క, చంద్రమ్మ, యాకమ్మ, రమ,ఎలేంద్ర, స్వరూప, రాధా, చినబాబు, యాకయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సమస్యలను పరిష్కరించాలి

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నెల్లికుదురు



వ్యవసాయ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ కోడి చింతల రాజుకు వినతి పత్రాన్ని అందించడం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మండల కార్యవర్గం ఆధ్వర్యంలో తహసిల్దార్ కోడి చింతల రాజుకు మెమోరాండం ఇచ్చామని అన్నారు. 1948లో వ్యవసాయ కార్మిక చట్టం చేశారు కానీ దాన్ని అమలుకు పూలుకోలేదు. ఈ చట్టాన్ని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సవరణ చేస్తూ పకడ్బందీగా అమలు చేయాలి. దేశంలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు అని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ వలన వారికి పనులు, పని దినాలు తగ్గిపోయి అర్ధాకలతో అలమటిస్తున్నారు. వారి పిల్లలకు విద్యా వైద్య పూర్తిస్థాయిలో అందక పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గతంలో 2,72,000 వేల కోట్ల బడ్జెట్ తో ఉన్న దానిని ప్రస్తుత బిజెపి మోడీ ప్రభుత్వం 73 వేల కోట్లకు తగ్గించి పేదలను ఇబ్బంది చేసే తప్ప అభివద్ధి చేసేది లేదని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చెందారు. ఈ పథకాన్ని పూర్తిగా రద్దు చేయుటకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది ఆవేదన వ్యక్తం చెందారు. అలాగే నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో కార్పొరేట్ శక్తులకు 30 లక్షల కోట్ల రుణమాఫీ చేయడమే కాకుండా, వివిధ రాయితీల ద్వారా, వ్యాపార లాభాల పేరుతో 55 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచి పెట్టారు అని తెలిపారు.వ్యవసాయ రంగంలో మహిళలది ప్రధాన పాత్ర ఉంటుంది. వారికి ఆరోగ్యశ్రీ ద్వారా లేదా ఉచితంగా ప్రభుత్వం అన్ని వ్యాధులకు వైద్యం అందించాలి అని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు చాలా ఉన్నాయని తదితర డిమాండ్లతో వినతిపత్రం ఇవ్వటం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశవులు,రాంనరసయ్య, రామకష్ణ, నరేందర్ రాజయ్య, వెంకటయ్య కష్ణయ్య మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



నకిలీ మొక్కజొన్న విత్తనాలపై విచారణ

నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

నకిలీ మొక్కజొన్న విత్తనాలపై ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్ సోమవారం మండలంలోని చీకటయపాలెం గ్రామంలో రైతు గంపల శంకరయ్య పంట పొలంలో వేసిన మొక్కజొన్న మొలకెత్తకపవడంతో పరిశీలించారు. మొలకెత్తిని నకిలీ విత్తనాలు అని సోమవారం నవ తెలంగాణలో ప్రచురించడంతో మండల వ్యవసాయ అధికారి వచ్చి పంట పొలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న విత్తనాలు నకిలీవి కావడంతో 5% విత్తనాలు మొలకెత్తయని మిగిలినవి మొలకెత్తకుండా పోయాయని అన్నారు ఈ నకిలీ విత్తనాలపై వ్యవసాయ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని మరియు సైంటిస్టులకు వరంగల్ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి పంపిస్తూ కంపెనీపై చర్యలు తీసుకొని రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ భరత్ చంద్ర, రైతు గంపల శంకరయ్య పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతున్న యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ,,విద్యర్థుల ప్రాణాలతో చలగాట ఆడుతున్న ప్రవేట్,కార్పొరేట్ పాఠశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో ఆర్టీవో ఎండి గౌస్‌పాషాకి వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. చాలా పాఠశాలలు నడిపే బస్సు డ్రైవర్లకు లైసెన్స్ లేకున్న నడుపుతున్నారని అన్నారు.దానితో పాటు చాలా పాఠశాలలు డబ్బు మీద ఆశతో కెపసిటి కి మించి విద్యార్థులను ఎక్కిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. జిల్లాలో చాలా పాఠశాలలా బస్సులు ఇలాగే ఉన్న రహణా శాఖ అధికారులు పట్టుంచుకోవడం లేదన్నారు. ఇలానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జిల్లాలో బస్సులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది అన్నారు. ఫిట్ నెస్ లేని బస్సుల పై కేసులు నమోదు చేయకుండా ఉంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చారించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,వీరెందర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ నిర్ణయం హర్షనీయం

మండల సమస్యల మంత్రుల దృష్టికి తీసుకువెళ్తాం
మండల అధ్యక్షుడు కురెళ్ళ సతీష్

నవతెలంగాణ -ఇనుగుర్తి

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళ సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ నిర్ణయాన్ని రైతులు మర్చిపోరన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నాలుగు మేజర్ గ్రామపంచాయిలతో మండలాన్ని ప్రకటించి అభివద్ధి చేయలేదు. అని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం చేయకుండా ఇనుగుర్తి మండలాన్ని అభివద్ధిలో వెనుక పడిందన్నారు. త్వరలో మండల సమస్యలను ఎమ్మెల్యే ఎంపీ, మంత్రుల దష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండల కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు చిన్నాలకట్టయ్య, గుజ్జునూరి బాబురావు, కొట్టం మహేందర్, రామన్న రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

తొర్రూరు మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ పనుల నిర్మాణం

టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులకు సమన్వయం లేమి
తూతూ మంత్రంగా డ్రైనేజీ నిర్మాణం పనులు.
ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన జెడ్పీటీసీ శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంగా జరుగుతున్న నేషనల్ హైవే విస్తరణ పనులు, డ్రైనేజీ ఇతర పనులు అస్తవ్యస్తంగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని వీటిపై తక్షణమే ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని తొర్రూరు జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాసు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తొర్రూరు మున్సిపాలిటీనీ అన్ని విధాల అభివృద్ధి చేయుటకు త్రాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, అంతర్గత రోడ్ల పనులు, విద్యుత్ సుందరీ కరణ, జంక్షన్ డెవలప్మెంట్లు, సెంట్రల్ లైటింగ్ డివైడర్స్ నిర్మాణం , పట్టణ ప్రకతి వనాల ఏర్పాటు లాంటి ఎన్నో అభివద్ధి పనులు మంజూరు చేశారు. ఈ పనుల పై మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, టౌన్ ప్లానింగ్ అధికారులు వేర్వేరుగా సమాధానం చెబుతున్నారని, భవిష్యత్తులో తొర్రూరు పట్టణం అభివద్ధి చెందను న్నదని, దానికి అనుగుణంగా రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం మరియు అనేకమైన మౌలిక సదుపా యాలు, భవిష్యత్ తరాలకు ఇబ్బంది కాకుండా చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వ అధికారుల సరైన పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్‌కి వదిలేసి ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నా పట్టించుకోవటం లేదని ఆయన ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు పనుల పర్యవేక్షణ చేసి అక్కడి ప్రజలకు అందరికి ఒకే విధమైన నిబంధనలు వర్తించేలా నిర్ణయించాలని, దాని ప్రకారం డ్రైనేజీ నిర్మాణం జరగాలని, అన్ని శాఖలు జాయింట్ గా ఇన్స్పెక్షన్ చేసి (నేషనల్ హైవే ,ఆర్ అండ్ బి ,ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం) కామన్ అభిప్రాయానికి వచ్చి టౌను అభివద్ధి పరిచే దాంట్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, రా ష్ట్ర మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తెభనికాసం రాష్ట్ర నాయకులు నీలా అర్జున్‌కు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర నాయకులు నీల అర్జున్ ప్రమాద వశాత్తు యాదాద్రి భువనగిరి జిల్లా రాజుపేట మండలం దూది వెంకటా పురం గ్రామంలో మరణించారని, నీలా అర్జున్ అకాల మతికి ఐఎఫ్.టియు అనుబంధం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి నాగేశ్వరరావు, జి.అనురాధ సోమవారం సంతాపం తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలు ఉద్యమాలలో ఆయన ఎంతో చురుకైన పాత్రను పోషించాడని వారు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలు కోసం కషి చేస్తూనే యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలను ఆయన నిర్వహించాడని, ఆయన ఆకస్మిక మరణం వల్ల తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు, ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్టియు పురోగతికి తీవ్ర నష్టకరమని వారు తెలిపారు. ఆయన మతికి తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం (ఐఎఫ్టియు) విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయన కుటుంబానికి యూనియన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

సద్గురు క్రషర్ మిల్లును సీజ్ చేయాలి

తహసిల్దార్ ఆఫీస్ ముందు గ్రామస్థుల ధర్నా
స్పందించని ఎమ్మార్వో , ఎఫ్ఐఆర్ నమోదు చేయని ఎస్ఐ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



సద్గురు క్రషర్ మిల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా భారీ బ్లాస్టింగ్ నిర్వహించడంతో జనాలు భయాందోళనలకు గురైన విషయం విది తమే. గ్రామంలో భారీ బ్లాస్టింగ్ వల్ల ఇండ్ల గోడలు బీటలు వారాయి వ్యవ సాయ బావులు ధ్వంసమై గ్రామానికి తీవ్ర నష్టం జరిగింది. గత 15 రోజుల నుండి గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తు కేసును పక్కదారి తప్పించే ప్రయత్నాన్ని అర్పణ పల్లి గ్రామస్తులు యువకులు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నినాదాలతో నిరసనలు తెలుపుతూ ధర్నా నిర్వహించారు. దీనికి స్పందించిన కేసముద్రం తాసిల్దార్ పొంతలనేని సమాధానాలు చెబుతూ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) ఈ కేస్ టేక్ అప్ చేస్తాడని జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టినట్లు తెలి పారు. ఎఫ్ఐఆర్ ఎందుకు కాలేదని ఎస్ఐ ని ప్రశ్నిస్తే ఎమ్మార్వో పంచనామా లెటర్ నాకు ఇవ్వలేదంటూ దాటివేత ధోరణి చేసు న్నారు. అధికారుల సమాధానానికి గ్రామస్తులకు విసుకు చెంది పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారులు స్పందించి వెంటనే సీజ్ చేసి ఎఫ్ఐఆర్ చెయ్యని యెడల కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.గ్రామస్థులు పిట్టల మురళి, గంధసిరి సంతోష్, గంధం రమేష్, బత్తుల నరేష్, బుడిగబోయిన అశోక్, పందుల సురేష్, రాకేష్,వెంకటేష్. పవన్, భరత్, సంతోశ్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-బయ్యారం



ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని కొయ్యగూడెం గ్రామ పంచాయతీకి చెందిన చుంచు బంధంతండా గ్రామానికి చెందిన ధారావత్ నరేష్ అనే రైతు గేదె మేతకు వెళ్లగా గాలి వానకు పొలంలో తెగివున్న కరెంటు వైర్ తగిలి చనిపోవడం జరిగిందని బాధిత రైతు తెలిపారు. గేదె సుమారుగా రూ.70,000 విలువ ఉంటుందని రైతు వాపోయారు, ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

డీసీపీని కలిసిన డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల బాధ్యతలు చేపట్టిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ను సోమవారం పీసీసీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ జనగామ బస్టాండ్ సమీపంలో నర్సింగ్ హెూమ్ నిర్వహిస్తూ ప్రముఖ వైద్యులుగా కొనసాగుతున్నారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ సతీమణి లకావత్ ధనవంతి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కొనసాగిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. ఆయన వెంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ తదితరులు ఉన్నారు.

శిక్షణ కోసం భవనాన్ని కేటాయించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

న్యాక్ కింద కన్స్ట్రక్షన్ టెక్నాలజీపై నిరుద్యోగ యువకులకు, భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ కోసం భవనం కేటాయించాలని అధికారులు జిల్లా కలెక్టర్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఏడీ పీ. అశోక్, న్యాక్ కింద కన్స్ట్రక్షన్ రిసోర్సెస్, టెక్నాలజీస్, మెథడాలజీస్ పై నిరుద్యోగ యువకులకు, భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇచ్చేందుకు గాను భవనం కేటాయింపు కొరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఓ భవనాన్ని కేటాయించాలని కోరారు.



దీపాదాస్ మున్షీని కలిసిన కడియం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీని సోమవారం ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఢిల్లీలోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన సందర్భంగా కడియం కావ్యను మున్షీ అభినందించినట్లు పేర్కొన్నారు.

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని విసునూరులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. విసునూరు గ్రామానికి చెందిన రైతు పొలాస అనిల్ తన దూకిటేద్దును చేనులో మేపుచుండగా ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ వైర్ పడడంతో వైర్‌కు తగిన దుఃఖితెదు అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ రూ.80వేలు ఉంటుందని బాధిత రైతు బోరున విలపించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ వైర్లు తెగి కింద పడడంతో పశువులు పాడి గేదెలు మత్యువాత పడుచున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలం చెల్లిన విద్యుత్ వైర్లను మరమ్మతు చేపట్టాలని విద్యుతగాధంతో దుక్కిటేద్దు మతి చెందడంతో బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా వారిని శంషాబాద్ విమానాశ్రయంలో జనగామ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి , వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ కుమార్ రెడ్డి, బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి , మాజీ జెడ్పిటిసి స్వప్న సాగర్ గౌడ్ , కట్కూర్ సర్పంచ్ మాజీ సర్పంచ్ సునీత రాజు గౌడ్, డైరెక్టర్ బాలచందర్ , కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

పేపర్ లీకేజీపై ఢిల్లీలో అభిగౌడ్ నిరసన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నీట్ పేపర్ లీకేజీ పట్ల కేంద్ర ప్రభుత్వం, ఎన్ టి ఏ అనుసరిస్తున్న తీరుకు నిరసనగా జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ సోమవారం ఢిల్లీ వెళ్లి నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఇతర తెలంగాణ నేతలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభీగౌడ్ మాట్లాడుతూ పేపర్ లీకేజీలో పాత్రధారులను శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని కోరారు.

చట్ట పరిధిలో చర్యలపై పరిశీలన : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమీకత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయం పైకి ఎక్కి సోమవారం ఆత్మహత్యాయత్నం చేసిన నిమ్మల నర్సింగరావు పై చట్టపరిదిలో చర్యలు తీసుకునే విషయమై పరిశీలిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన నిర్మల నర్సింగరావు తండ్రి కొమురయ్య తన పూర్వీకుల ఆస్తి గ్రామ శివారు శివారులో తన ముత్తాత నిమ్మల మైసయ్య ఇస్సాకు 8 ఎకరాల 16 గుంటల విషయమై గతంలో అర్జీ సమర్పించారని, ఇట్టి భూమిలో నిమ్మల ఎల్లయ్య, నిమ్మల పాండు మూడెకరాలు 20 గుంటల ను అక్రమంగా 2017లో పట్టా చేయించుకున్నారని తెలియచేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై నిమ్మల పాండు కోర్టులో కేసు వేసినందున రెవెన్యూ శాఖ పరిధిలో లేదని, గౌరవ కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఇదివరకే సూచించామన్నారు. నిమ్మల నర్సింగరావు పదేపదే ప్రజావాణిలో దరఖాస్తులు ఇస్తూ పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని, ఇట్టి విషయమై చట్టపరమైన చర్యలు తీసుకునే విషయమై పరిశీలిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.



యువకుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింతల గాలవ్వ వారి కుటుంబాన్నీ గ్రామానికి చెందిన యూనిక్ యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు, నిత్యవసర సరుకులను మతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మంచినీళ్ళ రాకేష్, ఉపాధ్యక్షుడు మిల్లపురం కర్నాకర్, సభ్యులు బండ మధు, తాటి.రజనీకాంత్, పురమని రాజు, కుమ్మరి.రవికుమార్ పాల్గొన్నారు.

పిల్లల ఎత్తు బరువుల మేళా

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలోని గ్రామపంచాయతీ అంగన్వాడి టీచర్లు అందరూ కలిసి సోమవారం జీరో నుంచి ఐదు సంవత్సరాల పిల్లల ఎత్తు బరువు మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఈఓ శరత్‌బాబు హాజరై పిల్లల ఎత్తు, బరువు తక్కువ ఉండడం వల్ల జరిగే పరిణామాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మారాణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం ఆశాలు సిఏలు అంగన్వాడీ టీచర్లు ఎస్ భాగ్యమ్మ పి సరిత, కే పద్మావతి, కే రమాదేవి, పి రజిత, ఆయా రాజ్యం, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో ఉపాధి హామీ అమలు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్



నవతెలంగాణ జనగామ

జనగామ పట్టణంలో ఉపాధి హామీ పథకం కింద జాబు కార్డులు ఇచ్చి పని కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. జనగామ పట్టణంలో సోమవారం ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా జోగు ప్రకాష్ సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా ఎండీ అబ్బాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ పట్టణంలో 30 వార్డులు ఉండగా వివిధ వార్డులలో సుమారుగా 25వేల మంది వరకు గ్రామీణ వ్యవసాయ పనుల కోసం గ్రామాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారు. కాబట్టి పనికి ఆహార పథకానికి సంబంధించి జాబు కార్డులు ఇచ్చి ఉపాధి కల్పించాలని అన్నారు. జనగామ పట్టణంలో ఒక్క ఇండస్ట్రీ క్యాడర్ కూడా లేదు, కాబట్టి పరిశ్రమలు చిన్న తరహా కూడా లేవు కాబట్టి, ప్రజలు ఇండ్లలో పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోవడం వలన ఎక్కడ పని దొరకక పిల్లలను చదివిపియలేక నాన ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు పాలకులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జనగామ పట్టణంలో ఇండస్ట్రీ ఏర్పాటు చేసి పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యువకులను మహిళలను వ్యవసాయ కూలీలను అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పందిళ్ల కళ్యాణి, శాఖా కార్యదర్శులు ఎండి గౌసియా, కొన్ని శాంత, ఎర్ర రజిత, బండ సౌందర్య, గుండు శిరే బండ రమాదేవి దూసరి నాగమణి కందుకూరి కస్తూరి సిద్దిరాల ఉపేందర్ సుధాకర్ ఉపేందర్ పశులాది హరీష్ బూడిది సంపత్ గంపల సురేష్ మమత పద్మ సంతోష ఆనంద్ కౌరు అండాలు రమ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాలను అందించాలి

ప్రభుత్వ భూముల వివరాలను అందించాలి
పెండింగ్ లో ఉన్న రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను పూర్తిస్థాయిలో అందించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో గల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గం రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించిందని, వాటిని అర్హులకు కేటాయించారు లేదో వివరాలు సేకరించి త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు జరగని గ్రామాల వివరాలను అందించాలన్నారు. అన్హారుల జాబితాను సిద్ధం చేసి అందించాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన గ్రామాల్లో లబ్దిదారుల ఎంపిక కోసం అప్పటి ప్రభుత్వం డ్రా పద్ధతిని అనుసరించిందని, ఇండ్లు కేటాయింపు తో పాటు అలాట్మెంట్ ఆర్డర్లు అందించలేదని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల వివరాలను అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను కొంతమంది బడా బాబులు అప్పటి రాజకీయ అండదండలతో ఆక్రమించుకున్నారని తెలిపారు. వివరాల సేకరణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేసిన పెండింగ్ రోడ్లన్నీ పూర్తి చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మాణాలు చేసే రోడ్ల వివరాలను అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివద్ధి లక్ష్యంగా ప్రతి అధికారి దష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, పిఆర్‌డీఈ రామలింగచారి, ఏఈ ధర్మేందర్‌రావుతో పాటు తహసిల్దార్‌లు, అధికారులు పాల్గొన్నారు.

అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారులందరూ సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రజావాణి దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రధానంగా సీఎం ప్రజావాణి దరఖాస్తుల కింద జిల్లాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికై అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కువగా రెవెన్యూ శాఖకు చెందినవే అని, వాటిని త్వరగా పరిష్కరించి, మండలాల వారీగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాకు చెందినవి మొత్తం (7) ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించే ఏజెన్సీలు ఉన్నాయని, వాటికి సంబంధించి అన్ని శాఖల వారీగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెందిన ఈపీఎఫ్, జీతాలు, ఈఎస్ఐ వంటివి సరైన సమయానికి అందుతున్నాయా అనేది పర్యవేక్షించి, రెండు రోజుల్లోగా నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారులందరూ ప్రతిరోజూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, అటెండెన్స్ సరైన విధంగా నిర్వహించాలని, ఫీల్డ్ పర్యవేక్షణకు వెళ్తే, రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, మొక్కలను నాటి, పెంచాలని, వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థివిద్యార్థినీ స్క్రీనింగ్ రిపోర్టును అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు

ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు
లబోదిబో మంటున్న కొనుగోలుదారులు



నవతెలంగాణ-పాలకుర్తి

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటడంతో ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు. వారాంతపు సంతలో భాగంగా సోమవారం పాలకుర్తిలో అంగడి (సంత) జరుగుతుంది. సంతలో కూరగాయలు తీసుకోవడానికి ప్రజలు వేలాదిగా తరలి రావడంతో కూరగాయల రేట్లు అధికంగా పెరగడంతో ప్రజలు అయోమయానికి గురయ్యారు. టమాటా కిలో 80 నుండి 100, చామగడ్డ కిలో 80, బెండకాయ కిలో 60, ఆలుగడ్డ 60, దొండకాయ కిలో 80 తో పాటు కూరగాయల ధరలన్నీ మంట మండడంతో కొనుగోలు దారులు ఆవేదనకు గురయ్యారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటడంతో ఏమి కొనుగోలు చేయలేమని కొనుగోలు దారులు వాపోయారు. వారానికి సరిపడా కూరగాయలు తీసుకురావాలంటే సుమారు 1000 రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కూరగాయల ధరలను అదుపులోకి తీసుకురావడానికి కూరగాయలు సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు.

అంగన్‌వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్య : జయంతి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇక నుండి అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి అన్నారు. కొడకండ్ల, స్టేషన్ఘన్పూర్ ప్రాజెక్టు పరిధిలోని 679 అంగన్వాడి టీచర్లకు రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణ ముగింపు సమావేశం కలెక్టర్లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జయంతి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పూర్వ బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యత, జాతీయ విద్యా విధానం, బడిబాట పూర్వ ప్రాథమిక కార్యక్రమాలు, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో జరిగే కార్యక్రమాలు, అభివద్ధి క్షేత్రాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. భాషాభివద్ధి, శారీరక అభివద్ధి, సజనాత్మకత అంగన్వాడి కేంద్రాల్లో సక్రమంగా జరిగే విధంగా చూడాలని, అది అంగన్వాడి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, ఆశాలు కోఆర్డినేషన్ తో విద్యార్థుల అభివద్ధి కరెక్ట్ గా తీసి మామ్ గుర్తించి వారిని వెంటనే సాధారణ స్థితి వచ్చే విధంగా చూడాలన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి మాట్లాడుతూ క్వాలిటీ ఫుడ్ పిల్లలకి, తల్లులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు ఫ్లోరెన్స్, మాస్టర్ ట్రేట్యనర్ సరళ, సంధ్య, సుజాత, కవిత, స్వప్న, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలు తీసుకున్న వారందరికీ రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-బచన్నపేట

ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు వ్యవసాయ లోన్ తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపచేయాలని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 2023 వరకు ఎలాంటి షరతులు లేకుండా, రేషన్ కార్డుకు సంబంధం లేకుండా ,పాస్బుక్ లకు సంబంధం లేకుండా, బ్యాంకులో రైతులు తీసుకున్న అన్ని రకాల వ్యవసాయ రుణాల మొత్తానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని అన్నారు. వ్యవసాయ పనులు మొదలవుతున్నందున పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా డబ్బులు ఎకరానికి 7500 అకౌంట్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు.



చదువు నేర్పిన బడికి ఏదో చేయాలనే తపన

విద్యా సంవత్సరానికి సరిపడా స్టేషనరీ అందజేత
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, పూర్వ విద్యార్థి మాచర్ల గణేష్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

పుట్టిన ఊరుకి.. చదువు నేర్పిన బడికి ఏదో చేయాలనదే తన తపన అని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు, యువనాయకుడు, పూర్వవిద్యార్థి మాచర్ల గణేష్ అన్నారు. మండలంలోని తానేదార్ పల్లి గ్రామంలోని ఉన్నత, ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంకు సరిపడా నోట్ బుక్స్, స్టేషనరీ మొదలగునవి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓనమాలతో మొదలైన అక్షరాలు మన జీవితాన్నే మార్చేసే గెలుపు మెట్లు బడి మెట్లని బన్నారు. చదువు సంస్కారాన్ని నేర్పుతుందని, విజ్ఞానాన్ని అందిస్తుందని, నలుగురిలో విలువ పెంచే ఏకైక ఆయుధం చదువు అని అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లి దండ్రులకు, విద్యను బోధించే ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు గణేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, కంసాని రాజిరెడ్డి, గాదె పురుషోత్తం, గాదె శ్రీకాంత్, ఆకుల నవీన్, మాచర్ల కుమారస్వామి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చుక్క రమేష్, మాచర్ల ప్రవీణ్, దుంపల సురేష్ రెడ్డి, గుండె రంజిత్, ఈదులకంటి రాజు, మాచర్ల రాజు, బండి ప్రశాంత్, పాఠశాల విద్యా కమిటి చైర్ పర్సన్ మాచర్ల ప్రియాంక, రంజిత్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, అప్పటికప్పుడు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిడబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.



జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలి

స్టేట్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీనాథ్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ల ప్రధానమైన సమస్యలను వెంటనే పరిష్కరించా లని జూనియర్ డాక్టర్ల తెలంగాణ స్టేట్ చైర్పర్సన్ డాక్టర్ శ్రీనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్లు ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవలను నిలిపివేసి 700 మంది జూనియర్ డాక్టర్ల తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ డాక్టర్లకు అందించే ఉప కార వేతనాలు అందజేయా లని అన్నారు. ప్రధాన మైన ఎనిమిది డిమాండ్లల లో రోడ్లు, విశ్వ విద్యాల యాలయంలో సదుపా యాలు తదితర సౌకర్యా లను ప్రభుత్వం అమలు చేసి వైద్య విద్యార్థులకు ప్రభుత్వం సహకరించా లన్నారు. రెండు మూడు నెలలకు ఒకసారి ఎవరో ఒకరు వెళ్లి అక్కడ ఒత్తిడి చేయడం వల్లే తమకు జీతాలు వస్తున్నాయ న్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో లోపల రోడ్లు అధ్వానంగా ఉన్నాయ న్నారు. ప్రతి హాస్పిటల్లో హాస్టల్ సౌకర్యాలు లేవ న్నారు. చాలా మంది విద్యార్థులు వస్తున్నారు. కానీ హాస్టల్స్ పెరగడం లేదన్నారు. జూనియర్ డాక్టర్స్ మీద దాడులు జరుగుతున్నాయి.రక్షణ చర్యలు తీసు కోవాల న్నారు. 15 శాతం ఆంధ్ర విద్యార్థులకు రిజర్వేషన్ తెలంగాణలో కొనసాగు తున్న రిజర్వేషన్ తీసివే యాలన్నారు. ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తే, ఎన్నికల కోడ్ ఉండడంవల్ల ఏమి చేయలే మని హెల్త్ మినిస్టర్ జీవో పాస్ చేయలేక పోతు న్నామని చెప్పడం తో ఇన్ని రోజులు వేచి చూశా మని అన్నారు. ప్రభుత్వం జూ.డ ల సమ స్యలను పరిష్కరించక పోతే సమ్మె ను మరింత ఉదతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ వాణి తదితరులు పాల్గొ న్నారు.

అక్రమ పదోన్నతులు రద్దు చేయాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా శాఖ డిమాండ్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయ పదోన్నతులలో జరిగిన అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని అక్రమ పదోన్నతులను రద్దు చేసి సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ సోమవారం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యుయస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు చాపబాబుదొర మాట్లాడుతూ తొమ్మిదేండ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అనేక అడ్డంకులను అధిగమించి పదోన్నతులకు అవకాశం ఇస్తే అత్యంత పారదర్శకంగా నిర్వహించాల్సిన ఈ ప్రక్రియను ఆశ్రిత పక్షపాతంతో జిల్లా విద్యాశాఖ భ్రష్టు పట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ స్కూల్ అసిస్టెంట్‌లో ఎస్సీ రోస్టర్‌లో సీనియర్ టీచర్ జయశ్రీకి కేటాయించాల్సిన స్థానాన్ని లిస్టులో లేనట్టి రవళికకు పదోన్నతి కల్పించడం నీతి బాహ్యమైన చర్యని విమర్శించారు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, టీఎస్ హెచ్ఎం పదోన్నతుల్లో పారదర్శకత లోపించిందని, వీటన్నింటికి జిల్లా విద్యాశాఖాధికారి బాధ్యత వహించాలని, తప్పులను సరిచేసి అర్హులకు న్యాయం చేయనిచో ఉపాధ్యాయ సంఘాల పోరాట ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూఎస్పిఎస్ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు వాసుదేవరెడ్డి, గన్‌రెడ్డి ఆదిరెడ్డి హాట్కర్ సమ్మయ్య, రేగా నరేంద్రకుమార్, పొడేటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికా రులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ విభాగం 340 ఇంజనీ రింగ్, 272 ఎలక్ట్రికల్, 124 ప్రాపర్టీ టాక్స్, 151డి ఆర్ ఎఫ్, 45 పెన్షన్, 06హార్టికల్చర్, 157కుడా కు సంబంధించి, 22 సెప్టిక్ ట్యాంక్, 05 వివిధ పథకాల గురించి 58 గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, ఫిర్యాదులు ఏ దశ లో ఉన్నాయో తెలుసుకోని పరిష్కరించాలని, కోర్టు కేసులు ఉంటే



ఏటీఆర్ సమర్పించాలని, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ ఎస్ఈ కష్టా రావు ,సిఎంహెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్ ,డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



40వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహ నగర పాలక సంస్థ ప్రధాన కార్యా లయం సమావేశ మందిరంలో సోమవారం 40వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి ఆధ్వర్యంలో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పరోని కుంట వద్ద రూ.1.20కోట్ల నిధులతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పనులు కాంట్రాక్టర్ చేపడితే సరియైన మార్కింగ్ లేక మధ్యలోనే నిర్మాణం పనులు వదిలి వేశాడని తెలిపారు. కుడా అధికారుల దష్టికి మార్కింగ్ చేయాలనీ ఎన్నోసార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవటం లేదని చెప్పారు.వర్షం నీరు, రంగసాయి పేట నుండి వచ్చు మురుగునీరు కాలువ సరిగా లేనందున ఉర్సు హిందూ స్మశాన స్మశాన వాటికలోనికి డ్రైనేజీ పక్కనున్న ఇండ్లలోకి నీరు పోయినిలిచి ఉంటుందన్నారు. స్మశాన వాటికలో పూర్తిగా నీరు నిలిచి ఉండడం వల్ల దహన సంస్కా రంలు చేయలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంకీ ఫుడ్ కోర్ట్ ప్రాంతంలోని నూతన గహాలకు రాత్రి వేళలో ప్రజలు తమ ఇండ్లకు వెళ్లాలంటే పాములు ఉంటాయని భయ పడుతున్నారని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంచ పాపయ్య, కే వీరమల్లయ్య, మాసోడి మల్లయ్య, శ్రీపాదహరి ప్రసాద్, నాగపూరి అశోక్, పోతురామిరెడ్డి, గణేష్, షబ్బీర్, బత్తిని లక్ష్మీపతి, గొడిశాల సత్తిబాబు ఉన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు రాజీనామా చేయాలి

కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటానని చెప్పిన మాజీ మంత్రి టి హరీష్‌రావు చిత్తశుద్ధితో తన పదవికి రాజీనామా చేసి మాట మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ డిమాండ్ చేశారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి అధికారులు, మంత్రులతో చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. వారికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించిందని వ్యవసాయాన్ని పండుగ వాతావరణం చేసి రైతులను రాజులను చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. హరీష్‌రావు ఇచ్చిన మాటకు కట్టుబడి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మిత్రునికి స్నేహితుల చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జిల్లా ధర్మయ్య తండ్రి జిల్లా రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకొని తన తోటి స్నేహితులు ధర్మయ్యను సోమవారం పరామర్శించి ఓదార్చారు.అనంతరం ఆర్థిక సహాయం చేశారు. స్నేహితునికి అన్ని విషయాలలో తోడుంటామని వారు భరోసా ఇచ్చారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని దేవిలాల్‌తండాలో గుండెపోటు మరణించిన గుగులోత్ మాగ్య కుటుంబ సభ్యులను, అనంతరం చౌటపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి కుమార్‌రావు తల్లి లింగంపల్లి నీలమ్మ దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మండల అధ్యక్షుడు జటోతు శ్రీనివాస్ నాయక్, మండల ఎస్టీ సెల్ బానోత్ భాస్కర్, ఎండి సర్వర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జనార్దన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, దేవేందర్ రావు, వెంకటేశ్వర్ రావు, గడ్డం కుమార్, అశోక్, రాజేశ్వర్రావు, మాజీ బాదావత్ వెంకన్న గోపనపెల్లి గుడి డైరెక్టర్ రాజు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన జిల్లా రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సముద్రాల బుచ్చమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మట్ట కుమారస్వామి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కల్లెడ గ్రామంలో బల్లెల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మండల, గ్రామ శాఖల నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణానికి చెందిన వడ్లకొండ సాయిచరణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, అనంతరం పట్టణానికి చెందిన గాయాల బాబు గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం 4వ వార్డు భవానికుంట తండాకు చెందిన అంగోతు కిషన్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే తండాకు చెందిన అంగోతు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అతనిని ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సుధీర్, మంచాల రామకష్ణ, తుమ్మల రవీందర్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్‌గౌడ్, మాజీ టిపిపిసి జనరల్ సెక్రటరీ మార్నేని రవీందర్‌రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ల్యాబర్తి గ్రామానికి చెందిన బత్తిని ఉపేంద్ర గత కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతుండగా ఆమెను, అదే గ్రామానికి చెందిన బడితేపురం వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా కుమారుడు ఉదయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, సాయికుమార్, ప్రశాంత్‌తో పాటు మండల గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను నిబద్ధతతో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను నిబద్ధతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణితో కలిసి కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను మానవతాదక్పథంతో సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కరణ నిమిత్తం సిఫారసు చేశారు. ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా జిల్లా అధికారులు చొరవ చూపాలని, ప్రజల నుండి వార వారం స్వీకరించిన దరఖాస్తులలో పరి ష్కరించేందుకు వీలుకానీ పక్షంలో దరఖాస్తుదారునకు అందుకు గల



కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికార్లుకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కష్ణ వేణి, జిల్లా పరిషత్ సిఇవో రాంరెడ్డి, డీఆర్డీఓ కౌసల్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వచ్చిన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (04), 2 బిహెచ్‌కే (01),ఇతర శాఖలకు సంబంధించినవి (20), మొత్తం (45) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్‌జి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరతగతిన వాటికి పరిష్కార మార్గం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులందరి సమస్యలు పరిష్కరిస్తామని అధైర్యపడొద్దన్నారు. జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడంలో పంచాయతీరాజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉండే స్థానిక వనరులను గుర్తించాలని, మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు



సిద్ధం చేయాలని సూచించారు. వరదల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు బోట్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని అగ్నిమాపక శాఖ అధికారులను, మండలాల వారీగా రహదారుల పరిస్థితులపై వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ ఈడీ తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీసీఓ సర్దార్‌సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక

జిల్లా ఆదనవు కలెక్టర్ జి. సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొంచిచాలని జిల్లా ఆదనవు కలెక్టర్ జి.సంధ్యా రాణి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో ముంపు నివారణకు చేపడుతున్న అభివద్ధి పను లు, కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేప థ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికా రులు ప్రత్యేక దష్టిని సారించాలని సూచించారు. ముంపు ప్రాంతాలలో నివారణ కొరకు చేపట్టి పూర్తయిన, ఇంకా కొనసాగుతున్న పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్షించి వాటిని త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, మండలాల వారీగా రహదారులు, మైనర్ ఇరిగేషన్ పనుల పెండింగ్ వర్క్స్, ముంపు ప్రాంతాల వివరాలు సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ, మునిసిపాలిటీ, నీటి పారుదల, విపత్తు నివారణ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో



పని చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. ఇప్పటినుంచే తగు ప్రణా ళికలు రూపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కష్ణవేణి పాల్గొన్నారు.

తుమ్మ చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పెద్దకొర్పోలు గ్రామ శివారు చెరువు కట్టపై ఉన్న తుమ్మ చెట్లను నరికి ఇష్టానుసారంగా అమ్ముకున్న స్థానిక ఎంపీటీసీ కర్ర సుకన్య భర్త చెన్నారెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఇందుకు బాధ్యత వహిస్తూ తక్షణమే ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ డిమాండ్ చేశారు. తుమ్మ చెట్ల నరికివేతపై గ్రామంలోని గొల్ల, కురుమలు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా కార్యదర్శి మధుకర్ చెరువు కట్టపై ఉన్న తుమ్మ చెట్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని చెరువు కట్టకు సంబంధించిన తుమ్మ చెట్లను గ్రామ పంచాయతీలో ఎలాంటి తీర్మానం లేకుండా ఇష్టానుసారంగా రూ.25వేలకు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఈ విషయాన్ని స్థానిక గొల్ల కురుమలు తమ గొర్రెలు, మేకల మేత కోసం ఉండే చెట్లను నరకవద్దని అభ్యంతరం చెప్పిన గొల్ల కురుమలపై ఎంపీటీసీ భర్త చెన్నారెడ్డి దుర్భాషలాడుతూ, భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్, ఎస్సై,



ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్లకు ఫిర్యాదు చేశామన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సై, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలోని చెట్లను నరకడంపై తక్షణమే విచారణ చేపట్టి నరికిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మధుకర్ చెప్పారు. కార్యక్రమంలో గొల్ల, కురుమ పెద్దలు నాయకులు గడ్డల సతీష్, దయ్యాల ఐలయ్య, దయ్యాల వెంకన్న, దయ్యాల భిక్షపతి, కొమురయ్య, బోయిని కట్టయ్య, బుడుగొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలి

ఏఐకేఎఫ్ మండల కార్యదర్శి జన్ను రమేష్

నవతెలంగాణ-చెన్నరావుపేట

బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు తక్షణమే అందించాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం అందించాలని డిమాండ్ చేస్తూ లిఖిత పూర్వకమైన నివేదికను తహసీల్దార్ ఫన్నీ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు ఇస్తామని ప్రకటించిందని, కానీ ఆచరణలో అది ఇప్పటి వరకు ఎక్కడా బ్యాంకులో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. పంట వేసిన ప్రతి రైతుకు, కౌలు రైతులతో సహా ఎస్ ఎల్‌బీసి, స్టేట్ లెవెల్స్ బ్యాంకర్స్ కమిటీ ఆదేశాల ప్రకారం, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెన్నారావుపేట-పాపయ్యపేట గ్రామాల శివారులో శుద్ధ రేవుల, తుంగబంధం వాగుపై వంతెన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి ఆందోళనలకు సిద్ధమవు తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చా నాయక్, గోరేమియా పాల్గొన్నారు.

దుగ్గొండి : ఖరీఫ్ సీజన్‌లో పంట వేసిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని, తక్షణమే రైతు భరోసా డబ్బులను



జమ చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుటుంబ బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాలు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ వద్ద ఆందోళన చేసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొంరయ్య, డివిజన్ కార్యదర్శి సింగతి మల్లికార్జున్, జిల్లా నాయకులు ఎల్లబోయిన రాజు, పేరబోయిన ఐలోని, బుడిమె సురేందర్, పి చేరాలు, మెరుగు సుధాకర్ పాల్గొన్నారు.



శ్రవణ్ శాస్త్రికి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు

వేద జ్యోతిష్యంలో పరిశీలనకు దక్కిన గుర్తింపు

నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, వేద జ్యోతిష్య పరిశీలకులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ (శ్రవణ్ శాస్త్రి)కి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవీఎఫ్ఏ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ నెల 23న న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రావణ్‌శాస్త్రికి ఆహ్వానం అందిన సంగతి విదితమే.

ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా న్యూఢిల్లీలోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్లూలో నిర్వహించిన సదస్సుకు జమ్ములోని వైష్ణోదేవి సంస్థాన్ వ్యవస్థాపకులు పూనమ్‌మాతాజీ ముఖ్య అతిథులుగా, ధరం గురు ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ హెచ్ఎస్ రావత్, హీరో మోటార్స్ గ్రూపు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముంజాల్, మాజీ రక్షణ న్యాయమంత్రిత్వ శాఖాధిపతి వై కే గుప్తతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. వేద జ్యోతిష, వాస్తు, ఆధ్యాత్మిక రంగాలలో పరిశోధనలు చేసి లబ్ధ ప్రతిష్ఠులైన ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రవణ్ శాస్త్రికి అవకాశం ఇచ్చి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో స్టేట్ కన్స్యూమర్ సర్ కౌన్సిలర్ ప్రధాన కార్యదర్శి పురుగుపల్లి శ్రవణ్‌కుమార్‌ను కన్స్యూమర్ కన్సర్వేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ పల్లెపాడు దామోదర్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగిలిచర్ల సుదర్శన్ లు అభినందించారు.

'విద్యోదయ' పాలిటెక్నిక్‌లో విజయకేతనం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థిని పాలిటెక్నిక్ 2024 ఎంట్రన్స్ పరీక్షలో ఎండి.అర్షియా జాబిన్ వరంగల్ జిల్లాలో ప్రథమ ర్యాంక్ సాధించి విజయకేతనం ఎగరవేశారు. విజయాన్ని సాధించిన విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జునరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జునరెడ్డి, పాఠశాల డైరెక్టర్ చల్లా పారిజాతం, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎండీ షరీఫ్, ఉపాధ్యాయులు సత్కరించారు.



బడి ఈడు పిల్లలంతా పాఠశాలలో ఉండాలి

ర్యాలీ నిర్వహించిన అధికారులు

నవతెలంగాణ-వెంకటాపురం

బాడీఈ డు పిల్లలంతా విధిగా పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బాలరక్ష భారత్ ఫ్యూర్ ఫ్లే, విద్యాశాఖ ములుగు సమన్వయంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేఫ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధిల్లో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివివి.సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు బి జయారాం, హరిసింగ్, శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం వడ్లకొండకు చెందిన వడ్డె స్రవంతి-దేవేందర్ దంపతులు తమవంతు సాయంగా విరాళం రూ.10,116, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్, శ్రీ నగర్ గ్రామానికి చెందిన తుమాటి శ్రీనివాసరావు-జ్యోతి దంపతులు తమవంతు విరాళంగా రూ.5,116 నగదును సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారం గ్రామానికి చెందిన గన్నెబోయిన రాజేష్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మతి చెందగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు వారి కు టుంబాన్ని పరామ ర్శించి 50 కేజీల బియ్యం, మూడు వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. రాజేష్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు బత్తిని రాజు గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరియల వెంకన్న సీనియర్ నాయకులు జంగా వెంకటరామిరెడ్డి గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు అట్టం సమ్మయ్య, సిద్ధబోయిన వెంకటేష్, మల్లెల సందీప్, కార్తిక్, నరేందర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, లింగయ్య పాల్గొన్నారు.



నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 26న ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి జవహర్ రెడ్డి తెలిపారు. కావున పాలకమండలి సభ్యులు మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఎజెండా అంశంలో ప్రకారం సమావేశంలో చర్చ కొనసాగుతుందని ఇతర అంశాలపై అధ్యక్షుల వారి అనుమతితో చర్చించవచ్చని అన్నారు. ప్రస్తుత మండల పరిషత్ పాలకమండలి సభ్యులకు ఇది చివరి మండల సర్వసభ్య సమావేశం కానుంది. ఈ సమావేశంలో గత ఐదు సంవత్సరాలలో ఎంపీటీసీలుగా ఎంపీపీగా జడ్పిటిసిగా తాము ప్రజలకు ఇచ్చిన హామీలు చేసిన పనులను సమావేశ వేదికగా సభ్యులు మాట్లాడవచ్చున్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగులు



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్‌శర్మను సోమవారం పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదేక్రమంలో ప్రజారోగ్య వైద్య ఉద్యోగులు ఐయన్టియుసి-3194 యూనియన్ జిల్లా అధ్యక్షుడు అంశం స్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ శర్మన్ కలిసి పూలబోకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి తాలిపెల్లి, రవీందర్, వైస్ ప్రెసిడెంట్ పి.వేణుగోపాల్ రెడ్డి, ప్రచారకార్యదర్శి పి.బుచ్చిబాబు, యం.వసంత, బి.స్వర్ణలత, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో కార్డియో పల్మోనరీ వెస్టిబ్యులర్

రిహాబ్ పునరావాస విధానాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనంకొండ ములుగు రోడ్డు అజర ఆసుపత్రిలో కార్డియో పల్మోనరీ వెస్టిబ్యుల రిహాబ్ పునరావాస విధానాలపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్.సురేష్ పల్మనాలజిస్ట్ డాక్టర్ షఫీ, కార్డియాలజిస్ట్ అజర ఆసుపత్రి లీడ్-ఫిజియోథెరపిస్ట్ డాక్టర్. మమత, ముఖ్య వ్యాఖ్యాతలుగా పాల్గొన్నారు. డాక్టర్ ఆర్.సురేష్ పల్మోనరీ రిహాబ్ పునరావాస వైద్య విధానాలను వివరించారు. మూత్రపిండాలు గుండె వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలున్న రోగులకు రిహాబిలిటేషన్ ఎలా అందించాలో వివరించారు. డాక్టర్ షఫీ కార్డియో రిహబ్ పునరావాస విధానాల ప్రాధాన్యాన్ని దీని అవసరాన్ని వివరించారు. ఆయా పద్దతులు మార్గదర్శకాలు ప్రాముఖ్యత గలవని తెలిపారు. డాక్టర్ మమత రోగులకు వెస్టిబ్యులర్ రిహాబ్ పునరావాస విధానాలు ఎలా ఉపయోగపడతాయో ఆచరణాత్మకంగా వివరిం చారు.

ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అజర ఆసుపత్రి ఎల్లప్పుడూ రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కట్టుబడిఉందని, ఇలాంటి కార్యక్రమాలు వైద్యులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తాయని తెలిపారు. ఈ సిఎమ్ఇ రోగులకు వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి ఆసుపత్రి సిద్ధంగా ఉందని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. అజర ఆసుపత్రి పునరావాస ఫిజియోథెరఫీ సేవలు పొందడానికి ఆసక్తి ఉన్నవారు 9391009739 నంబర్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

జాబ్ క్యాలండర్‌ను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం జాబ్ క్యాలండర్‌ను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో కేయూ జంక్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలండర్‌ను విడుదల చేస్తూ తక్షణమే 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్‌లో అదనంగా పోస్టులు పెంచాలన్నారు. గ్రూప్-1 లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల దివాకర్, కంకటి హరీష్‌గౌడ్, అడ్లూరి గౌతమ్, వెంకటరమణ, శ్రీకాంత్, ప్రశాంత్, భరత్‌యాదవ్, తాడెం రాజేందర్, రామకష్ణ, మహేందర్ పటేల్, నాయకులు పాల్గొన్నారు.

రైతులతో 'ముఖాముఖి'కి తరలిరావాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నేడు మంగళవారం ఉదయం 9గంటలకు రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని కాటారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ సోమవారం రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు కాటారంలోని రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు నేరుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ అగ్రికల్చర్ రైతులతో ముఖాముఖి మాట్లాడి రాబోవు రైతు భరోసా స్కీం మార్గదర్శకాలు ఏ విధంగా అమలు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందో రైతుల అభిప్రాయాలు ఈ పథకంలో చేరుస్తారన్నారు.కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

మహదేవపూర్ : నేడు మంగళ వారం కాటరం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పైనా తెలిపిన విషయాల గురించి వివరంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది కావున ఆసక్తి ఉన్నా రైతులు కాటారం రైతు వేదికకు ఉదయం 10 గం, రావాల్సిందిగా కోరడమైనది మహాదేవపూర్ మండలం వ్యవసాయ శాఖ, అధికారి ఎం ప్రభావతి వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేంద్ర రచన రైతులను కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం







నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతుల పక్షపాతి అని ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన పంట రుణమాఫీ పై క్యాబినెట్లో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నిరూపించుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో రైతు పంట రుణమాఫీ పై మంత్రి మండలి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేయడం హర్షించే విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విభాగం వైస్ చైర్మన్ దూడపాక శంకర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్, కటుకూరి శ్రీనివాస్, ఓరుగంటి కృష్ణ, జోడు ప్రదీప్ ముదిరాజ్, పోశాల మహేష్, సమీర్, నేరెళ్ల రాజు, ఎండి.జాని,మామిడి నరసింహస్వామి,గంధం ఓధాకర్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రామగిరి సంపత్, బొట్ల శ్రీనివాస్, నారాగాని శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని,ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ మేనిఫేస్టో చైర్మన్, రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, ఎంపిటిసి ప్రకాష్‌రావు, సింగిల్ విండో వైస్‌చైర్మన్ ప్రకాష్‌రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, ఐత రాజిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, గడ్డం క్రాంతి, అశోక్ రావు, బండి రాజయ్య, మేనం సతీష్, బండి స్వామి, తిర్రి సమ్మయ్య, కిషన్ నాయక్, కేశారపు చెంద్రయ్య, మధు, రాగం ఐలయ్య, మహేందర్, సురేందర్, దుర్గాప్రసాద్, నర్సింగరావు, సమ్మయ్య పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో సోమవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుల చిత్రపటాలకు పాలభిషేకం చేసిన స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఈఓలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్ రాహుల్ శర్మను జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు సంఘం నాయకులు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ , ప్రధాన కార్యదర్శి శివకష్ణ, గౌరవ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ,ఉపాధ్యక్షులు సుమలత, మనిషా, కోశాధికారి నాగరాజు, సంయుక్త కార్యదర్శులు అరుణ్, ప్రణయ్, భరత్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మొబైల్స్‌ను పోగొట్టుకున్న బాదితులు పోలీసు శాఖ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన వెబ్‌సైట్ సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో మొబైల్స్‌ను పోగొట్టుకున్న బాదితులుచాగల్లుకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ జోడి సత్యనారాయణ, గాండ్ల యాదగిరి, ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ విద్యార్థినీ బుష్ణ స్వాతిల ఫిర్యాదు మేరకు అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్స్‌ని కనుక్కొని బాదితులకు అప్పగించారు.

మొబైల్స్‌ని కనుక్కోవడంలో అత్యంత ప్రతిబకనబర్చిన క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్‌ను ఇన్‌స్పెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్న బాదితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఆచూకినీ కనుగొనవచ్చని ప్రతి ఒక్కరుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫోన్ పోగొట్టుకొని ఆన్‌లైన్‌లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకొని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు.

దివ్యాంగుల సదరం క్యాంపునకు స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈనెల 28న జిల్లా వండపడకల ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంపుకు జిల్లాలోని దివ్యాంగులు ఆయా మండలాలలోని మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మీసేవ దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకొని సంబంధిత డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడును వెల్లడించారు. 50మంది శారీరక వైకల్యం కలిగిన వారిలో 30 నూతన 20 రీనివల్, 25 వినికిడి,మానసిక వికలాంగులలో 15 నూతనంగా,10 రినివల్, కంటి చూపు 25 కాగా 20 నూతన,5 రినివల్ వారిని పరీక్షలు నిర్వహిస్తారని క్యాంపుకు రెండు రోజుల ముందు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

యువత అసాంఘిక కార్యకలాపాలవైపు వెళ్లకుండా ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కాటారం డిఎస్పి జి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం గంటగూడెం, తెనుగువాడ మొదలగు ప్రాంతాల్లో ప్రజలు, యువత విద్యార్థులతో సమావేశమై యువతను అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్ళకూడదని, గంజాయి మద్యం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతమైన చదువులు చదివి మంచి ఉద్యోగాలను సాధించి ఆర్థిక సమస్యలను దూరం చేసుకుని మంచి భవిష్యత్తు కొరకు ప్రయత్నం చేయాలని, ఎలాంటి నేరాలలో కూడా పాల్గొని బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని అందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి గారితో పాటు కాటారం ఎస్సై -2 హరి శేఖర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

మహాదేవపూర్ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ సమ్మయ్య ఆధ్వర్యంలో వర్షాకాలం ముందస్తు జాగ్రత్తగా సైడ్ కాలవలు మురుగు కాలవలో నిల్వ నీరునచోట ముందస్తుగా దోమలు ఉండకుండా ముందు జాగ్రత్తగా బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని కార్యదర్శి వివరించారు